



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 23 | 02-04-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00


## కొత్తగా నమోదు చేసుకున్న

# రైతులకు ఊరట

### వారికి కూడా రైతుభరోసాకు ప్రభుత్వం సానుకూలం

**తెలంగాణ రాష్ట్రంలోని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రేవంత్ సర్కార్ భారీ ఊరటనిచ్చింది.**

**ఇప్పటివరకు పాత లబ్దిదారులకే పరిమితమైన రైతు భరోసా పథకాన్ని, కొత్తగా భూములు కొనుగోలు చేసి**





**పట్టా పొందిన రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.**

రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పట్టా పొందిన సుమారు 85 వేల మంది రైతులు ఉన్నారని అంచనా వేయగా, వారిలో ఇప్పటికే 62 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రైతుల అర్హత, భూమి వివరాలు, పట్టాదారుల నిజానిజాలను నిర్ధారించిన తర్వాత వారం, పది రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయనున్నారు.

వార్త 2లో



## యుద్ధం ముగింపునకు సిద్ధమే

### షరతులు వర్తిస్తాయన్న ఇరాన్

అమెరికా– ఇజ్రాయెల్‌తో కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, తమకు కొన్ని బలమైన హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. యుద్ధం ముగించాలంటే తాము విధించిన షరతులకు అంగీకరించాలని ఇరాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

వార్త 2లో



2

## ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

దాదాపు నెల రోజులకు పైగా ఇరాన్, దాని మిత్ర దేశాలపై అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ విరుచుకు పడుతోంది. ఈ దాడులకు సంబంధించిన వివరాలను తాజాగా ఐడీఎఫ్ పంచుకుంది. యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 800 సార్లు తమ యుద్ధ విమానాలు ఇరాన్ పైకి దూసుకెళ్లాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది.

## రెండు పంచాయితీలకు

# వికాస్ పురస్కారాలు



### హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి.

వార్త 2లో

## మంత్రి పొంగులేటి అక్రమాలపై

# హౌజ్ కమిటీ కోరాం

సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు

కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం

ఇవన్నీ అడిగితే కేసులతో వేధింపులా

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




వార్త 2లో




## రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

### 29 మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ

క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్– 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది.

వార్త 2లో


## కేరళ ప్రచారంలో

# రేవంత్ రెడ్డి

ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదు
ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయే
బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు:

2






2

## ప్రపంచానికి ఒరాకిల్ భారీ కుదుపు

అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని తొలగించినట్లు సమాచారం.

## జిఎస్టీ వసూళ్లలో 8,8శాతం వృద్ధి

### మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి.

# యుద్ధం ముగింపునకు సిద్ధమే

## షరతులు వర్తిస్తాయన్న ఇరాన్

టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి

అమెరికా– ఇజ్రాయెల్‌తో కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, తమకు కొన్ని బలమైన హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. యుద్ధం ముగించాలంటే తాము విధించిన షరతులకు అంగీకరించాలని ఇరాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కావనే బలమైన హామీ ఇవ్వాలన్నారు. అప్పుడు ఈ యుద్ధం ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇరాన్ అధ్యక్షుడితో జరిగిన సంభాషణ తర్వాత ఆంటోనియో కోస్టా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులను తగ్గించుకోవాలని కోరారు. దౌత్య మార్గాలతో సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి ప్రస్తావించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నుంచి తనకు నేరుగా సందేశాలు అందుతున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. అయితే, ఆ దేశంతో చర్చలు జరుపుతున్నామనేది దాని ఉద్దేశం కాదన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని సందేశాలు మధ్యవర్తుల ద్వారా కూడా వచ్చాయన్నారు. యూఎస్‌తో తాము ఎలాంటి అధికారిక చర్చలు జరపడం లేదని.. ఆ దేశం చేసిన ప్రతిపాదనలపై తాము ఇంకా స్పందించలేదని వెల్లడించారు. కాల్పుల విరమణకు తాము అంగీకరించమని.. యుద్ధం ముగింపును మాత్రమే తాము కోరుకుంటున్నామని అరాగ్చీ స్పష్టం చేశారు.

# రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

## 29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ

మాస్కో, అక్షరకలం ప్రతినిధి

క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్– 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 23 మంది సైనికులు, ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారందరూ మృతిచెందారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా వేసింది. విమానంపై దాడి జరిగింది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ప్రమాదానికి గురైన ఆంటోనోవ్ ఎన్– 26 విమానాలను 1960 చివరలో ప్రవేశపెట్టారు. వీటని సైనిక అవసరాలతో పాటు సరుకు రవాణాకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ మోడల్‌కు చెందిన విమానాలు గత కొన్నేళ్లుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇదే ఏడాది దక్షిణ సూడాన్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 2022లో ఉక్రెయిన్‌లో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. 2020లో శిక్షణ విమానం కూలి 20 మంది మరణించారు.

# ప్రపంచానికి ఒరాకిల్ భారీ కుదపు

## 30వేల మంది టెక్కీల తొలగింపు

## అందులో 12వేమంది భారీతయులు

న్యూయార్క్, అక్షరకలం ప్రతినిధి

అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని తొలగించినట్లు సమాచారం. వీరిలో ఏకంగా 12,000 మంది భారతదేశానికి చెందిన ఉద్యోగులే కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటలకు వేలాది మంది ఉద్యోగులకు ఒకేసారి లేఆఫ్ మెయిల్స్ పంపించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వారి రోల్స్ అవసరం లేదని పేర్కొంటూ తొలగింపు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 31నే వారి చివరి పనిదినంగా ప్రకటించడంతో పాటు, కంపెనీ ల్యాప్‌టాప్‌లు, సిస్టమ్‌ల యాక్సెస్‌ను వెంటనే నిలిపివేయడం ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ లేఆఫ్స్ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ఒరాకిల్ ఇండియాలో సుమారు 30,000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, వారిలో గణనీయమైన శాతం ఈ కోతలకు గురైనట్లు సమాచారం. అమెరికా, కెనడాలో తొలగించిన ఉద్యోగుల్లో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేనేజీరియల్ స్థాయిలో ఉన్న ఉద్యోగులే ఎక్కువగా ఈ వేటుకు గురైనట్లు సమాచారం. ఇది ఒక్క విడత మాత్రమేనని, ఇంకా మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందన్న వార్తలు ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతున్నాయి. ఏ సమయంలోనైనా మరో చేదు వార్త వినాల్సి వస్తుందేమోనని ఐటీ ఉద్యోగులు టెన్షన్ పడుతున్నారు. ఒరాకిల్ ప్రస్తుతం నష్టాల్లో లేదు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో కంపెనీ లాభాలు గత ఏడాదితో పోలిస్తే 95శాతం పెరిగి 6.13 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, కంపెనీ ఇప్పుడు ఏఐ డేటా సెంటర్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టుతోంది. సుమారు 156 బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్ చేపట్టగా, అందులో భాగంగా ఇప్పటికే 50 బిలియన్ డాలర్లు అప్పు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగాల కోతలు విధిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్యల ద్వారా కంపెనీకి దాదాపు 10 బిలియన్ డాలర్ల వరకు నగదు ఆదా అవుతుందని అంచనా. ఇక తొలగించిన ఉద్యోగులకు కంపెనీ కొన్ని పరిహారాలు ప్రకటించింది. అదనంగా మూడు నెలల జీతం,కంపెనీలో పని చేసిన ప్రతి ఏడాదికి 15 రోజుల జీతం, మిగిలిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం,కార్మిక చట్టాల ప్రకారం గ్రాట్యుటీ.అయితే, ఈ ప్రయోజనాలు కంపెనీ నిర్దేశించిన గడువులోపు రాజీనామా చేసిన వారికే వర్తిస్తాయని పేర్కొన్నారు.

# కొత్తగా నమోదు చేసుకున్న రైతులకు ఊరట

## వారికి కూడా రైతుభరోసాకు ప్రభుత్వం సానుకూలం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రేవంత్ సర్కార్ భారీ ఊరటనిచ్చింది. ఇప్పటివరకు పాత లబ్దిదారులకే పరిమితమైన రైతు భరోసా పథకాన్ని, కొత్తగా భూములు కొనుగోలు చేసి పట్టా పొందిన రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పట్టా పొందిన సుమారు 85 వేల మంది రైతులు ఉన్నారని అంచనా వేయగా, వారిలో ఇప్పటికే 62 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రైతుల అర్హత, భూమి వివరాలు, పట్టాదారుల నిజానిజాలను నిర్ధారించిన తర్వాత వారం, పది రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయనున్నారు. అర్హులుగా తేలిన కొత్త రైతులకు ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీల మధ్య యాసంగి రెండో విడత రైతు భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ సీజన్‌లో సుమారు రూ. 9,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత వానాకాలం



సీజన్‌లో లబ్ది పొందిన ప్రతి రైతుకు, ఈ యాసంగిలో కూడా ఎటువంటి కోతలు లేకుండా పూర్తిస్థాయి పెట్టుబడి సాయం అందనుంది. 2025–26 ఖరీఫ్ సీజన్‌లో సుమారు 69.39 లక్షల మంది రైతులకు ఎకరానికి రూ. 6,000 చొప్పున మొత్తం రూ. 8,744.13 కోట్లను కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలోనే పంపిణీ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. రైతు భరోసా లబ్దిదారుల సంఖ్యలో నల్లగొండ జిల్లా 5.22 లక్షల మందితో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో సంగారెడ్డి (3.53 లక్షలు), ఖమ్మం (3.35 లక్షలు), సిద్ధిపేట (3.18 లక్షలు) జిల్లాలు ఉన్నాయి.

# రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

## హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

న్యూఢిల్లీ, క్షరకలం ప్రతినిధి

గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ 'గుడ్ గవర్నెన్స్' విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా




సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

## సిఐడి విచారణ జరిగితే

## తేలేదేమీ ఉండదు

## కడియం ఏ పార్టీలో ఉన్నాడో

## తెలపాలన్నాం

## ఇవన్నీ అడిగితే కేసులతో

## వేధింపులా

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను



టా÷–గ్గ÷ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకుంటున్నారని మండిపడ్డారు.. తోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్రులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా సబ్జెక్ట్ మాట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెనుకేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయకుడి మీరు వెనుకేసుకొస్తారా అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఏ పార్టీ అని మేం తప్పకుండా అడుగుతామని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు రాజ్యాంగ విలువలు కాపాడాలని సూచించారు. అసెంబ్లీలో చర్చ చూసి పిల్లలు నవ్వుకుంటున్నారని అన్నారు. సభలో పాలసీల గురించి మాట్లాడుతున్నామా? అని అడిగారు. మనం చర్చించాల్సింది ప్రజల సమస్యల గురించి మాత్రమే అని స్పష్టం చేశారు.

# ఇరాన్‌పై 800 సార్లు యుద్ధ విమానాల దాడి

## 16వేలకు పైగా బాంబులు వేసిన ఫైటర్లు

## వెల్లడించిన ఇజ్రాయిల్ మిలిటరీ శాఖ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దాదాపు నెల రోజులకు పైగా ఇరాన్, దాని మిత్ర దేశాలపై అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ దాడులకు సంబంధించిన వివరాలను తాజాగా ఐడీఎఫ్ పంచుకుంది. యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 800 సార్లు తమ యుద్ధ విమానాలు ఇరాన్ పైకి దూసుకెళ్లాయని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఫైటర్‌జెట్లు 16వేలకు పైగా బాంబులను జారవిడిచినట్లు తెలిపింది. ఇరాన్ ప్రముఖ నాయకులు, మిలిటరీ కమాండర్లు, హెడ్‌క్వార్టర్లు, అణు స్థావరాలు, ఆయుధ తయారీ కేంద్రాలు, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేశాం. యుద్ధం మొదలైన నాటినుంచి 4వేల లక్ష్యాలపై 10వేలకు పైగా దాడులు చేశాం. దాదాపు 16వేల బాంబులను జారవిడిచాం. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన 2వేల మందికి పైగా సైనికులు, కమాండర్లు హతమయ్యారు. కేవలం 40 సెకన్లలోనే 40 మందికి పైగా సీనియర్ అధికారులను అంతమొందించాం అని ఐడీఎఫ్ వెల్లడించింది. మరో 5వేల కొత్త టార్గెట్లను కూడా గుర్తించినట్లు తెలిపింది. ఇరాన్, దాని అనుబంధ గ్రూప్‌లు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాయని, వాటిని అడ్డుకోవడమే తమ లక్ష్యమని ఐడీఎఫ్ పునరుద్ఘాటించింది. మరోవైపు అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా యుద్ధంపై స్పందించింది. ఇరాన్‌లోని భూగర్భ లక్ష్యాలను కూడా ఛేదించినట్లు వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను తాజాగా విడుదల చేసింది.

# కేరళ ప్రచారంలో రేవంత్ రెడ్డి

## ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదు

## ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయే

## బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు:

హైదరాబాద్,

కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిరువనంతపురంలోని ఎస్ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని ఆయన విమర్శించారు. కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరని అన్నారు. బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారని వ్యాఖ్యానించారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ ఓటు బ్యాం కును ఎల్డీఎఫ్‌కు బదిలీ అయ్యేలా చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేరళలో పినరయి విజయన్ సమయం అయిపోయిందని, యూడీఎఫ్ సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావడానికి అవకాశమే లేదని అన్నారు. ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తమ పార్టీయేనని అన్నారు.

అక్షరకలం

# ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మందమర్రి, ఏప్రిల్ 01 అక్షర కలం ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకంలో ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని పులి మడుగు గ్రామపంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, నర్సరీలో నిర్వహిస్తున్న పనులను, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను, రోడ్డు నిర్మాణం పనులను పిల్లలకు టీకాలు వంటి



కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేశ్వర్ మాట్లాడుతూ, లబ్ధిదారులు ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, సకాలంలో బిల్లులు పొందాలని సూచించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్ట్యా నర్సరీలలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## దాసి సుదర్శన్ జీవితం ఒక కాన్వాస్ లాంటిది...




అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ ఏప్రిల్ 1: ప్రముఖ కళాకారుడు, జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ జీవితం ఒక కాన్వాస్ లాంటిదని మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు బి సాంబశివరావు అన్నారు. నాగార్జునసాగర్ లోని దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళానిలయం లో దాసి సుదర్శన్ రెండవ వర్ధంతి సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసి సుదర్శన్ సతీమణి స్వతంత్రమ్మ, దాసి సుదర్శన్ అభిమానులు, మిత్రులు, కవులు, కళాకారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతు దాసి సుదర్శన్ నాగార్జునసాగర్ వాసులకు చిరస్మరణీయుడని సాగర్లోని ఏ చిత్రకళలో లోనైనా ఏ సాహిత్య వేదికలో అయినా గుర్తుకు వస్తుంటాడని అన్నారు. మహానుభావులు, అసమాన్యులు సామాన్యంగానే కనిపిస్తుంటారని వారిలో దాసి సుదర్శన్ ఒకరని అన్నారు. ఈ సమావేశంలో భారతీయ సంస్కృతి మానవీయ విలువలపై ప్రస్తుత పరిస్థితిని బి. సాంబశివరావు విశ్లేషించారు. అనంతరం పలువురు రచయితలు సమాజ వికాసంలో పుస్తకాల పాత్ర అన్న వంశంపై మాట్లాడారు. సుమారు 300 మంది కవులు, కళాకారులు రచించిన యుద్ధం శాంతి కవితా సంకల్నాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కల్వకుర్తికి చెందిన కట్ట కోటేశ్వరరావు,సమత కుమారుడైన ఏడవ తరగతి చదువుతున్న రిక్కీ తేజ్ చార్కోల్ పెన్సిల్ తో వేసిన చిత్రాల ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ స్మారక చిత్రకళానిలయం నిర్వహణ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు తెలంగాణ గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింగ్, కెవి, కవి రాజు, సమతా ప్రసాద్, మట్టి మనిషి పాండురంగారావు, బాలేశ్వర్, హరికృష్ణ,స్వతంత్ర, మున్నా, విష్ణుమూర్తి, డాక్టర్ పగడాల నాగేందర్, దుర్గాప్రసాద్, బి రామయ్య,బండారు విజయ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమాల్లో న్యాయ అవగాహన -- పిల్లల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 1 (అక్షరకలం):**




జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అనాథాశ్రమాల్లో నివసిస్తున్న పిల్లలకు న్యాయ అవగాహన కల్పించే దిశగా కీలక కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మార్గదర్శకత్వంలో బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిరా ఏనుగొండలోని సన్నిధి చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న చిన్నారుల వసతులు, ఆరోగ్య పరిస్థితులు, విద్యా సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన లీగల్ అవగాహన శిబిరంలో పిల్లలకు వారి హక్కులు, బాలల సంరక్షణ చట్టాలు, విద్యా హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రతి బాలుడికి రక్షణ, విద్య, ఆరోగ్యం పొందే హక్కులు ఉన్నాయని వివరించారు. అధికారులు పిల్లలతో స్నేహపూర్వకంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. వారి అవసరాలను గుర్తించి, తగిన సహాయం అందించేందుకు భరోసా ఇచ్చారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంస్థ నిర్వాహకులకు సూచించారు. తదనంతరం శాంతివన్‌ను కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. నివాసితులకు లీగల్ సర్వీసెస్ ద్వారా అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలు, సలహాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథాశ్రమాల్లో నివసిస్తున్న వారికి న్యాయ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## "హనుమాన్ జయంతి శోభయాత్రలో డీజేలకు నో... ఉల్లంఘిస్తే కఠిన చర్యలు"



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 1 (అక్షరకలం):**

హనుమాన్ జయంతి పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. శోభాయాత్రలలో డీజే వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ కఠిన ఆదేశాలు జారీ చేసింది. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ అప్పయ్య పట్టణ పరిధిలోని డీజే నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయాత్రలలో డీజేలు వినియోగించరాదని స్పష్టంగా హెచ్చరించారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ అప్పయ్య తెలిపారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా పట్టణంలోని డీజే యజమానులను మహబూబ్‌నగర్ అర్బన్ తహశీల్దార్ సమక్షంలో బైండోవర్ చేయించారు. పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు, నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని ఇన్స్పెక్టర్ అప్పయ్య కోరారు.

## రాజాపూర్ వద్ద ఎన్‌హెచ్--44పై డైవర్షన్‌లు... భద్రతే మొదటి ప్రాధాన్యం: ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్. 1 అక్షర కలం :**



మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం రాజాపూర్ టౌన్ సెంటర్ సమీపంలో జాతీయ రహదారి--44పై నిర్మించనున్న ఫ్లైఓవర్ పనుల నేపథ్యంలో రహదారి డైవర్షన్‌ల ఏర్పాటుపై జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ కీలక సూచనలు చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా వాహన రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో డైవర్షన్ మార్గాలను ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులకు ఆదేశించారు. ముఖ్యంగా డైవర్షన్ ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.
డైవర్షన్ మార్గాల్లో స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు, ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు, బలమైన బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రివేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు లేకుండా సురక్షితంగా ప్రయాణించేలా డైవర్షన్ మార్గాలను సౌకర్యవంతంగా రూపొందించాలని, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంస్థకు ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్‌తో పాటు కాంట్రాక్టర్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## మరణంలోనూ జీవించిన శంకర్

### అవయవదానం తో ఐదుగురికీ ప్రాణదానం

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన నరాల శంకర్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మూడు సంవత్సరాల క్రితం శంకర్ కు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. ఈ మధ్యనే వివాహం కూడా కుదిరింది. గత నాలుగు రోజుల క్రితం భువనగిరి మండలం వడపర్తి దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో శంకర్ కోమాలోకి వెళ్ళాడు. బ్రెయిన్ డెడ్ కావడంతో చికిత్స పొందతూ మంగళవారం శంకర్ మృతి చెందాడు. శంకర్ కుటుంబ సభ్యుల సహకారంతో జీవన్ దార్ సంస్థ సభ్యులు శంకర్ అవయవాలను దానం చేయించారు. మరణంలోనూ మానవత్వాన్ని చాటుకున్న శంకర్ ఔదార్యాన్ని పలువురు కొనియాడారు.






## జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలి.....

### - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 01( అక్షర కలం):-**

పకడ్బందీగా జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తాసిల్దార్లను ఆదేశించారు.బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని ఇండ్ల గణన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జన గణన మొదటి దశలో బాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియ వచ్చే నెల మే 11నుంచి జూన్ 09 వరకు నిర్వహించే ఇండ్ల గణనకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల గణన జాబితా బ్లాక్ లను తయారు చేయడానికి మండలంలోని ఒక రెవెన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని గరిష్టంగా 300ఇండ్లు లేదా 800 జనాబా ఉండేటట్లు ఇండ్ల గణన బ్లాక్ లను సీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా పటిష్టంగా జనగణన బ్లాకుల రూపకల్పన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు . సి ఎం ఎం ఎస్ పోర్టల్ నిర్వహణ చేసే ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేసేందుకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలు, పాల్గొన్నారు.





## మహబూబ్‌నగర్ టూ టౌన్ పరిధిలో వ్యభిచార గృహంపై పోలీసుల మెరుపు దాడి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 1. అక్షర కలం : పట్టణంలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార గృహంపై నిర్వహించిన ఆకస్మిక దాడిలో నిందితులను అదుపులోకి తీసుకుని, మహిళలను రక్షించినట్లు అధికారులు తెలిపారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ తన సిబ్బందితో కలిసి శ్రీ సాయి బాలాజీ టవర్స్‌లోని ఫ్లాట్ నెం. 309లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించి దాడి చేపట్టారు. ఈ దాడిలో ప్రధాన నిర్వాహకుడు సంతోష్ రెడ్డి పరారీలోకి వెళ్లగా, అతని సహాయకుడు అజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అదేవిధంగా అక్కడ ఉన్న




విటులను కూడా అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలంలో ఉన్న మహిళలను రక్షించి, వారికి అవసరమైన సహాయాన్ని అందించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఒక మొబైల్ ఫోన్‌తో పాటు ఇతర సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై క్రైమ్ నం. 87/2026 కింద ఖుూా చట్టంలోని సెక్షన్లు 3, 4, 5, 7 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడిలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డి, కానిస్టేబుళ్లు కలీమ్, శ్రీను, శివా రెడ్డి, మహిళా కానిస్టేబుళ్లు పద్మ, శిల్ప, శైలజ పాల్గొన్నారు. విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన టూ టౌన్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డి. జానకి అభినందించారు.

## ప్రజా పాలన ప్రగతి పకడ్బందీగా నిర్వహించాలి.....

### - మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 01(అక్షర కలం):-**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.ఏప్రిల్, 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ పై బుధవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సూచనలు ఇచ్చారు. గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రెండున్నర సంవత్సరాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టిందని, అదేవిధంగా కొత్తగా మరికొన్ని పతాకాలు చేపట్టబోతుంది. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వార ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు, మున్సిపాలిటీలో ఈమేరకు అభివృద్ధి పనులు జరిగాయి, ఖర్చు చేసిన నిధులు తదితర విషయాలను గ్రామ సభ సందర్భంగా ప్రజలకు వివరించాలని సూచించారు. కొత్త పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తదితర అన్ని వివరాలతో కూడిన కరదీపికలు తయారు చేయించి గ్రామ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని సూచించారు. లబ్ధిదారుల పేర్లు సైతం చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా అర్జీలు ఇచ్చేవారు ఉంటే వాళ్లనుండి దరఖాస్తులు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్జీలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభకు అత్యధికంగా ప్రజలు వచ్చే విధంగా చూడాలని, గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టెంట్, షామియానా, మంచినీరు, ముఖ్యమంత్రి సందేశం చూసేందుకు టి.వి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు.సభ ఉదయం 10 గంటలకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, సభ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను మినిట్ టు మినిట్ కార్యక్రమాలను వివరించారు. ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు ట్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్దతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా




మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# బీసీల నిరవధిక దీక్షను విజయవంతం చేయండి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01:**



బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలో ఏప్రిల్ 7న తలపెట్టిన 24 గంటల నిరవధిక దీక్షకు జిల్లాలోని బీసీ కులాలు, బీసీ వాదులు సంఘీభావం తెలిపి, దీక్షను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో దీక్ష వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా దేశంలో, రాష్ట్రంలో బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ, దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పాలించిన, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కానీ, ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ కానీ బీసీల ఒక్క డిమాండ్ ను పరిష్కరించిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ, నాయకుడు వేముల అశోక్, మంచెర్ల సదానందం, చెలిమల అంజయ్య, రామగిరి రాజన్న చారి లు పాల్గొన్నారు.

# మీ సేవ చార్జీల భారీ పెంపు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**కేటగిరీల వారీగా పెరిగిన ధరలు.. అమల్లోకి వచ్చిన నూతన ధరల పట్టిక**

**ఏ కేటగిరీ రూ.62, బి కేటగిరీ రూ.80, విద్యుత్ బిల్లుల చెల్లింపుల పైనా భారం**

**అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరిక**



**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతమున్న మీసేవ చార్జీలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఏ" కేటగిరిలో ప్రస్తుతం 35 రూపాయలు ఉన్న మీసేవ చార్జీలు 62 రూపాయలకు, బి కేటగిరి లో 45 రూపాయలు ఉన్న చార్జీలు 80 రూపాయలకు పెంచినట్లు ఆయన తెలిపారు. బిల్లుల చెల్లింపుకు సంబంధించి 20 రూపాయలు ఉన్న బిల్లులను 35కు, 25 రూపాయల బిల్లును 44 రూపాయలకు, 30 రూపాయల బిల్లును 53 రూపాయలకు పెంచడం జరిగిందని, అలాగే విద్యుత్ డిస్కం కంపెనీలకు చెల్లింపు ఛార్జిలకు సంబంధించి 200 లోపు ఛార్జిలకు 2 రూపాయల నుండి 4 రూపాయలకు, 201 నుండి 1000 రూపాయల ఛార్జిలకు 5 నుండి 9 రూపాయలకు,1001 నుండి 2500 రూపాయల ఛార్జిలకు 10 నుండి 18 రూపాయలకు, 2500 రూపాయల ఛార్జిలకు పైన వాటికి 25 నుండి 44 రూపాయలకు పెంచటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మీ సేవ నిర్వహకులు పైన పేర్కొన్న చార్జీలకు మించి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# ఉరుమడ్ల అయ్యప్ప స్వామి గుట్టకు వెలుగులు

**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం**



నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి ఎట్టకేలకు విద్యుత్ సౌకర్యం చేకూరనుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక చొరవతో ఆలయానికి విద్యుత్ స్తంభాలు, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు మంజూరయ్యాయి. ఉరుమడ్ల నుండి వేంబాయికి వెళ్లే దారిలో ఫకీర్ గుట్ట వద్ద ఉన్న ఈ అయ్యప్ప స్వామి దేవస్థానానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని భక్తులు కోరగా, ఎమ్మెల్యే వేముల వీరేశం సానుకూలంగా స్పందించారు. వెంటనే విద్యుత్ శాఖ ఏడి తో మాట్లాడి ఆలయానికి అవసరమైన కరెంటు స్తంభాలను, లైట్లను ఏర్పాటు చేయించారు. ?దేవస్థానానికి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో సహకరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు అలాగే విద్యుత్ శాఖ అధికారులకు అయ్యప్ప స్వాములు, భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పల్లపు బుద్ధుడు, పూజారి నున్న కృష్ణమోహనాచార్యులు. భక్తులు: పవన్, దినేష్, నాగరాజు, భరత్, శంకర్, మహేష్, లింగస్వామి, శ్రీశైలం, జగదీష్, కొండ మహేష్, సైదులు, రమేష్, సత్యనారాయణ, నగేష్, సాంబయ్య, రామకృష్ణ, శ్రీను, కృష్ణ, శంకర్, నరేష్, మల్లయ్య. ?వీరితో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది మరియు ఉరుమడ్ల, వేంబాయి గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# చికెన్ 'సిండికేట్'పై పోరుబాట

**నల్లగొండలో స్తంభించిన అమ్మకాలు.!**

**కార్పొరేట్ కంపెనీల దోపిడీపై వ్యాపారుల శంఖారావం**

**జిల్లావ్యాప్తంగా 5,500 దుకాణాలు బంద్**

**అక్షరకలం నల్గొండ**

మాంసాహార ప్రియులకు అత్యంత ఇష్టమైన చికెన్ ప్రస్తుతం సామాన్యులకు, వ్యాపారులకు కూడా భారంగా మారింది. కార్పొరేట్ పౌల్ట్రీ యజమానులు సిండికేట్‌గా మారి రిటైల్ వ్యాపారుల మార్జిన్‌ను భారీగా తగ్గించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర చికెన్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు నల్లగొండలో చికెన్ షాపులు పూర్తిగా మూతపడ్డాయి.

**ఎన్జీ కళాశాల నుంచి భారీ ర్యాలీ**

నల్లగొండ చికెన్ షాప్స్ ఓనర్స్, ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీ కళాశాల నుండి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 126 దుకాణాలతో పాటు జిల్లావ్యాప్తంగా దాదాపు 5,500 షాపులను మూసివేసి వ్యాపారులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జిట్టబోయిన ఆంజయ్య, అధ్యక్షుడు ఉప్పరి నరసింహ ముదిరాజ్, వింజమూరి లక్ష్మణ్ మాట్లాడుతూ పౌల్ట్రీ రంగంపై సంచలన ఆరోపణలు చేశారు. గతంలో కిలోకు 30 నుండి 40 రూపాయల మార్జిన్ వచ్చేదని, ప్రస్తుతం అది 10 రూపాయలకు కూడా పడిపోవడంతో దుకాణాలు నడపలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెన్కఫ్, స్నేహ వంటి 28 పెద్ద కంపెనీలు సిండికేట్‌గా మారి ధరలను శాసిస్తున్నాయని వారు మండిపడ్డారు. రైతుల వద్ద నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని పోగొట్టి, కంపెనీలే కోడిపిల్లలను ఇచ్చి పెంచి, ధరలను నిర్ణయిస్తూ చిన్న వ్యాపారుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యవస్థ వల్ల వేలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని వ్యాపారులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పౌల్ట్రీ యజమానులతో చర్చలు జరపాలని, మార్జిన్ ధరలను సవరించే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ముంత శ్రీను, కోశాధికారి కట్లకుంట్ల శ్రీశైలం, కట్ల సైదులు, సలీమోద్దీన్, కట్ల యాదయ్య, బెల్లి రవి, వీరమళ్ల కనకయ్య, పల్లా లింగయ్య, ఉప్పరి వెంకన్న, లింగస్వామి, ఉమేయత్, అహ్మద్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట

# బ్యాడ్‌లక్ ప్లేయర్స్ కు ఈ సీజన్ లో కలిసొచ్చేనా!?

ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ ఐపీఎల్‌లో ఎందరో ఆటగాళ్లు రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నారు. కానీ, వ్యక్తిగతంగా ఎంతో మంది దిగ్గజాలు పరుగుల వరద పారించినా, ఇప్పటికీ ఒక్కసారి కూడా ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడలేకపోయారు. కోట్లాది రూపాయల పారితోషికం తీసుకుంటున్నప్పటికీ, విజేతగా నిలవలేకపోయిన ఆ 'దురదృష్టవంతులైన' ఆటగాళ్ల గా మిగిలారు. ఐపీఎల్ చరిత్రలో ఏబీ డివిలియర్స్ ఓ సంచలనం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆయన అద్భుతమైన ప్రదర్శనలు చేశాడు. తన కెరీర్‌లో 5,162 పరుగులు సాధించిన ఈ దక్షిణాఫ్రికా దిగ్గజం, జట్టును ఫైనల్‌కు, ప్లేఆఫ్స్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ, తన సుదీర్ఘ కెరీర్‌లో ఒక్కసారి కూడా ట్రోఫీని ఎత్తలేకపోయాడు. అదేవిధంగా 'యూనివర్స్ బాస్' క్రిస్ గేల్ సైతం 142 మ్యాచ్‌ల్లో 4,965 పరుగులు చేసినా, 175 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడినా టైటిల్ సాధించలేకపోయాడు. 2026 సీజన్ విషయానికి వస్తే, కొందరు ఆటగాళ్ల జీతాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా లక్నో సూపర్ జెయింట్స్ సారథి రిషబ్ పంత్ 27 కోట్ల రూపాయల రికార్డు స్థాయి జీతంతో ఐపీఎల్‌లో అత్యధిక పారితోషికం పొందుతున్న ఆటగాడిగా నిలిచాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఫైనల్ చేరినా, ముంబై చేతిలో ఓటమి పాలయ్యాడు. ఇప్పటివరకు 125 మ్యాచ్‌ల్లో 3,553 పరుగులు చేసిన పంత్, ఈసారి లక్నో తరపున తన కల నెరవేర్చుకోవాలని చూస్తున్నాడు. కె.ఎల్. రాహుల్ ఐపీఎల్‌లో అత్యంత నిలకడైన ఆటగాడు. ఏడు సీజన్లలో 500కు పైగా పరుగులు సాధించి, మొత్తం 5,222 పరుగులు చేసినా ఆయనకు లీగ్ టైటిల్ దక్కలేదు. పంజాబ్, లక్నో జట్లకు నాయకత్వం వహించినా ఫలితం దక్కలేదు. మరోవైపు సంజూ శామ్సన్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. 4,704 పరుగులు చేసిన సంజూ, రాజస్థాన్ రాయల్స్ నుంచి 18 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్‌కు మారాడు. ఈ ఇద్దరు ఆటగాళ్ల ఉమ్మడి పారితోషికం 45 కోట్ల రూపాయలు కావడం గమనార్హం.

# రోహిత్ శర్మను చూసి ఆశ్చర్యపోయిన నీతా అంబానీ



ముంబై ఇండియన్స్ శిక్షణ శిబిరంలో ఆటగాళ్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో జట్టు యజమాని నీతా అంబానీ ప్రాక్టీస్ సెషన్‌ను పరిశీలించడానికి వచ్చారు. అక్కడ రోహిత్ శర్మను చూడగానే ఆమె ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. రోహిత్ గతంతో పోలిస్తే చాలా బరువు తగ్గడమే కాకుండా, ఎంతో చురుగ్గా కనిపిస్తున్నారు. ఆయనను చూడగానే నీతా అంబానీ స్పందిస్తూ.. "మై గాడ్ రోహిత్! నేను నిన్ను గుర్తుపట్టలేకపోయాను. నువ్వు అచ్చం ఒక కుర్రాడిలా కనిపిస్తున్నావు" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియోను ముంబై ఇండియన్స్ తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాల్లో పంచుకుంది. ఈ వీడియో పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే లక్షలాది వ్యూస్ సాధించింది. రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై పెట్టిన శ్రద్ధను చూసి నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. 2026 సీజన్ కోసం రోహిత్ మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా ఎంతో సిద్ధంగా ఉన్నారని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. ముంబై ఇండియన్స్ తన తొలి మ్యాచ్‌ను మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆడనుంది. సొంత మైదానమైన వాంఖడే స్టేడియంలో జరగనున్న ఈ పోరులో రోహిత్ శర్మ కొత్త అవతారంలో బరిలోకి దిగనున్నాడు. గత సీజన్లలో ఫిట్‌నెస్‌పై వచ్చిన విమర్శలకు సమాధానం చెబుతూ, ఈసారి భారీ ఇన్నింగ్స్‌లు ఆడాలని రోహిత్ కృతనిశ్చయంతో ఉన్నాడు. హార్దిక్ పాండ్యా సారథ్యంలో రోహిత్ ఓపెనర్‌గా జట్టుకు ఎలాంటి ఆరంభాన్ని ఇస్తారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముంబై జట్టు ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలవడంలో రోహిత్ పాత్ర ఎంతో కీలకం. ఇప్పుడు సారథ్య బాధ్యతలు లేకపోయినా, ఒక సీనియర్ ఆటగాడిగా జట్టును నడిపించే బాధ్యత ఆయనపై ఉంది. నీతా అంబానీ అన్నట్లుగా, రోహిత్ మళ్ళీ తన కెరీర్ ఆరంభ రోజుల్లో ఉన్నంత ఫిట్‌గా కనిపిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. ఈ కొత్త ఉత్సాహంతో హిట్ మ్యాన్ మైదానంలో సిక్సర్ల వర్షం కురిపిస్తారని ముంబై పల్టాన్ ఆశిస్తోంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# రూ.1,365 కోట్లు సాధించిన 'ధురంధర్ 2'..

రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కిన దురంధర-2 చిత్రం తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,365 కోట్లు తన ఖాతాలో వేసుకుంది. దీంతో మొదటిభాగం ఆల్‌టైమ్ కలెక్షన్ల రూ.1,307 కోట్లును ఈ సీక్వెల్ కేవలం 11 రోజుల్లోనే దాటేసింది. ఇకపోతే ఉలవురు ప్రముఖులు ఈ చిత్రాన్ని ప్రశంసిస్తూనే ఉన్నారు. తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిత్య ధర్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనంపై స్పందిస్తూ.. చిత్ర పరిశ్రమలోని ప్రముఖుల మౌనాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సినిమా సాధించిన విజయం ఒక 'అణుబాంబు' లాంటిదని ఆయన అన్నారు. ఆదిత్య ధర్ చిత్ర పరిశ్రమ కింద ఒక అణుబాంబును పేల్చారు. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. మిగిలిన చిత్ర పరిశ్రమ అంతా మౌనం పాటిస్తోంది.



# సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తోవంశీ పైడిపల్లి సినిమా చేయనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడింది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఇది రానున్నట్లు తెలుపుతూ ఓ ఫొటో షేర్ చేసింది. ఏప్రిల్ నుంచి దీని షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. ఇందులో హీరోయిన్‌గా నయనతారను ఎంపిక చేసినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చాయి. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. త్వరలోనే నటీనటుల వివరాలు పంచుకోనున్నారు. 2027లో దీన్ని విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి'లో నటిస్తున్నారు. దీనితోపాటే వంశీ సినిమాను కూడా మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. భారీస్థాయిలో దీన్ని తెరకెక్కించనున్నారు. నిజానికి సల్మాన్‌కు మంచి హిట్ పడి చాలాకాలం అయింది. మరోవైపు వంశీ కూడా చివరిగా విజయ్ హీరోగా 'వారసుడు' రూపొందించారు. అది అనుకున్న స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. అప్పటినుంచి సల్మాన్ ప్రాజెక్ట్ పైనే వర్క్ చేశారు. దీంతో ఈ ప్రాజెక్ట్ ఇద్దరికీ కీలకంగా మారింది.



# ఓటీటీలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని

శివాజీ, లయ, రోహన్ నటించిన తాజా చిత్రం సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని. మార్చిలో థియేటర్‌లో విడుదలై నవ్వులు పంచిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 3 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ నవ్వులు పూయించారు. శ్రీరామ్ (శివాజీ) నిజాయతీపరుడైన పంచాయతీ కార్యదర్శి. కొత్తకోట సమీపంలోని హార్స్‌లీహిల్స్‌లో భార్య ఉత్తర (లయ), కొడుకు బిట్టు అలియాస్ నితిన్ (రోహన్)తో కలిసి జీవిస్తుంటాడు. ఓ దీపావళి రోజున వాళ్ల ఇంటికి ఆ ఊరి ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్) వస్తాడు. అతనికి ఆడవాళ్ల పిచ్చి. అప్పటికే శ్రీరామ్‌తో ఓసారి గొడవ జరుగుతుంది. దీంతో అతనిపై పగ పెంచుకున్న విక్రమ్.. ఇంట్లో తను లేడని తెలిసి ఉత్తరపై అఘాయిత్యానికి ప్రయత్నిసాడు. కట్ చేస్తే.. అనూహ్యంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్య కేసు నుంచి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు శ్రీరామ్ ఏం చేశాడు? రూ.కోటి డబ్బుతో ఉన్న తన గిఫ్ట్ బ్యాగ్ ఎత్తుకెళ్లారంటూ స్థానిక ఎమ్మెల్యే తిమ్మప్ప (శరత్ లోహితాశ్వ) గ్యాంగ్ శ్రీరామ్ వెంట పడటానికి కారణమేంటి? కథ.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం





ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వార్డు పరిసరాలను, క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని , ప్రతిరోజూ శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.ఆసుపత్రి లో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారని,వారి హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సిబ్బంది విధిగా విధులకు హాజరుకావాలని, అట్టి విషయాన్ని డైలీ అటెండెన్స్ లాగిన్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.ప్రతి రోజు ఓపి (రా)కి వచ్చే రోగుల సంఖ్య, వారి వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రోగుల రిజిస్టర్‌ను సరిగా నిర్వహించాలనీ, ప్రతి రోగి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రి లో అవసరమైన ఔషధాలు సరిపడా ఉన్నాయా లేదా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రోగులకు అందిస్తున్న మందుల వివరాలను సక్రమంగా రికార్డు చేస్తున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి మనోహర్, వైద్య సిబ్బంది , వైద్యాధికారులు పాల్గొన్నారు.

## చిట్యాల మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ గా ఏ రంజిత్ కుమార్



అక్షర కలం ; చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ నూతన ఇన్చార్జి కమిషనర్ గా ఏ రంజిత్ కుమార్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు చిట్యాల మున్సిపల్ కమిషనర్ గా నిధులు నిర్వహించిన దండ శ్రీను మార్చి 31వ తేదీన పదవీ విరమణ పొందారు. ఈ క్రమంలో ఖాళీ అయిన కమిషనర్ స్థానంలో రంజిత్ కుమార్ ను ఇంచార్జ్ కమిషనర్ గా ప్రభుత్వం నియమించింది. రంజిత్ కుమార్ ప్రస్తుతం నల్గొండ జిల్లాలోని నకిరేకల్ మున్సిపాలిటీలో పూర్తిస్థాయి కమిషనర్ గా సేవలందిస్తున్నారు. నకిరేకల్ తో పాటు అదనంగా చిట్యాల పురపాలక సంఘం బాధ్యతను కూడా ఆయన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఏ రంజిత్ కుమార్ మాట్లాడుతూ చిట్యాల పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజలకు పురపాలక సేవల విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరిన్ని సౌకర్యాలు అందిస్తానని నా వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. పారిశుద్ధ్యం , మౌలిక వసతుల కల్పనలో ప్రజల సహకారం ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్మన్ శ్రీమతి పందిరి గీతా రమేష్, మాజీ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను మున్సిపల్ అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పీటీసి వాకిటి పద్మ అనంతరెడ్డి





వలిగొండ అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బోగారం మైసమ్మ అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం తండ్రి మల్లయ్య మరణించగా వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామరాంరెడ్డి,అరూర్ సర్పంచ్ సుక్క ముత్యాలు, పులిపలుపుల రాములు,అరూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,ఎస్.కె రసూల్, ఆవుల స్వామి,వేముల అనిల్,బోగారం ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాల నిరసన

### ఏ ఐ టి యు సీసీ ఐ టి యు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసనలో భాగంగా బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎఐటియుసి, జగదేవ్ పూర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో నల్ల జెండాలు పట్టుకుని బ్లాక్ డేను పాటిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎండీ ఇమ్రాన్, సామల శోభన్ బాబు, సీఐటీయూ నాయకులు దాసరి పాండు, కృష్ణ, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.




## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల, భువనగిరి ఎమ్మెల్యే కుంభం



అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ తండ్రి మరియు బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తాత గారైన పంజాల నారాయణ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమం బుధవారం బీబీనగర్ లోని పి ఆర్ జి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ దశదిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. పంజాల నారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బీర్ల అయిలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ పంజాల నారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి, బీబీనగర్ గౌడ సంఘానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి , పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోల్ల శ్యామ్ గౌడ్ , మండల పార్టీ అద్యక్షులు సురకంటి సత్తి రెడ్డి , పిఏసీఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధిగారి బసవయ్య, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటీసీ పంజాల వెంకటేష్ గౌడు, గడ్డం బాలకృష్ణ గౌడ్ ,గూడూరు నిఖిల రెడ్డి బద్దం వాసుదేవ్ రెడ్డి ,దండం ప్రభాకర్ ,జమిలాపేట్ సర్పంచి మహేందర్, బింగి శ్రీనివాస్, వార్డు సభ్యులు పంజాల ప్రవీణ్ గౌడ్, నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్ , సోమ శివకుమార్ ,ఆకుల రవిందర్, పిట్టల శ్రీనివాస్ ,కట్ట వినోద్ , రొడ్డ శ్రీనివాస్, పాశం మహిపాల్, ఉప్పలంచి శ్రీకాంత్ , కాసుల సాయి గౌడ్ , పంజాల వేణు, మస్తాన్, గౌడ్ , ఆకుల భరత్ , తదితరులు పాల్గొన్నారు.

## రాయరావు పేట సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం

అక్షర కలం బీబీనగర్



బీబీనగర్ మండలంలోని రాయరావుపేట్ సర్పంచ్ బొర్రా రమేష్ ను బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాయరావు పేట లో పరామర్శించారు. ఇటీవల స్వల్ప అనారోగ్యంతో హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని తన ఇంటికి చేరుకున్న సర్పంచ్ ను ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ , మండల పార్టీ అద్యక్షులు సురకంటి సత్తి రెడ్డి, పీఏసీఏస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,గడ్డం బాల్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ మన్నె బాలరాజు, రాయారవు, గడ్డం బాలకృష్ణ గౌడ్ , గూడూరు నిఖిల రెడ్డి బద్దం వాసుదేవ్ రెడ్డి , దండం ప్రభాకర్ , జమిలాపేట్ సర్పంచి బండారు మహేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వార్డు పరిసరాలను, క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని , ప్రతిరోజూ శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.ఆసుపత్రి లో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారని,వారి హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సిబ్బంది విధిగా విధులకు హాజరుకావాలని, అట్టి విషయాన్ని డైలీ అటెండెన్స్ లాగిన్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.ప్రతి రోజు ఓపి (రా)కి వచ్చే రోగుల సంఖ్య, వారి వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రోగుల రిజిస్టర్‌ను సరిగా నిర్వహించాలనీ, ప్రతి రోగి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రి లో అవసరమైన ఔషధాలు సరిపడా ఉన్నాయా లేదా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రోగులకు అందిస్తున్న మందుల వివరాలను సక్రమంగా రికార్డు చేస్తున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి మనోహర్, వైద్య సిబ్బంది , వైద్యాధికారులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సరఫరా కోసం చర్యలు

### గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ గ్రామంలోని తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం నూతనంగా బోరు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రానున్న వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ గ్రామ ఉపసర్పంచ్ గోలి నర్సింహ్మారెడ్డి, వార్డు సభ్యులు కాసుల వరలక్ష్మి మహేశ్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవితా మహిపాల్, కట్ట వినోద్, సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్ర సుదర్శన్, రోడ్డ శ్రీనివాస్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## లేబర్ కోడ్ లు రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి - సిఐటియు

అక్షరకలం నల్గొండ

కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్ లు డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో మున్సిపల్ హాజరు పాయింట్ల దగ్గర, హమాలీ, పవర్లూమ్, భవన నిర్మాణ రంగా కార్మికుల పని ప్రదేశాలలో పలుచోట్ల 4 లేబర్ కోడ్ల అమలును నిరసిస్తూ బ్లాక్ డే, నిరసనలు, చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లు తెచ్చిందని ఆరోపించారు. వాటిని వెంటనే రద్దుచేసి పాత చట్టాలను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేరళ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసిందని అదే తరహాలో తెలంగాణలో రాష్ట్రంలో కూడ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సవరణ బిల్లు-2022ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంలో కార్మిక వర్గం అంతా ఐక్యంగా సిద్ధపడి ఉన్నారని హెచ్చరించారు. పట్టణంలో పలుచోట్ల జరిగిన నిరసన కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు, హమాలి యూనియన్ కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, పందుల లింగయ్య, జీడిమెట్ల నరసింహ, దర్శనం ఎల్లమ్మ, నాగుల కరుణ వీరబాబు అంజయ్య ముషంగిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# క్షేత్రస్థాయిలో కలెక్టర్ తనిఖీ జోరు

## నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలంలో పర్యటించిన కలెక్టర్ చంద్రశేఖర్

### ప్రభుత్వ సంస్థల తనిఖీ

### ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో సిబ్బందికి సూచనలు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు, తాగునీరు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.వన మహోత్సవం కింద రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకుగాను అన్ని గ్రామాలలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని, నర్సరీలలో పెంచుతున్న మొక్కల గురించి గ్రామసభలలో ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, వల్లాల, అడ్లూరు గ్రామాలలో పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను,ప్రభుత్వ పనులను తనిఖీ చేశారు. ముందుగా వల్లాల గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న వనమహోత్సవం నర్సరీని తనిఖీ చేశారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలు, వాటి రకాలు, గ్రామపంచాయతీ ద్వారా వాన కాలంలో నాటనున్న మొక్కల టార్గెట్, మొక్కలు నాటే స్థలాల గుర్తింపు, గృహాలకు పంపిణీ చేసే మొక్కలు, జియో ట్యాగింగ్ తదితర వివరాలన్నింటిని ఏపీఎం శంకరయ్య, ఏపీవో జంగమ్మ, వన సేవకుడు తంబయ్య ద్వారా అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు పోస్తూ సంరక్షించాలని, నర్సరీలో పెంచుతున్న మొక్కల విషయాలను గ్రామసభలో గ్రామస్తులకు చదివి వినిపించి వారి అభిప్రాయం సేకరించి గ్రామానికి అవసరమైన మొక్కలను పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని, వానకాలంలో నాటనున్న మొక్కలకు ముందే స్థలాలను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని, గ్రామానికి నిర్దేశించిన 13800 మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గ్రామస్తుల ఉదయం నడకకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వల్లాల గ్రామ చెరువులో ఉపాధి హామీ పథకం కింద కూలీలు ఫిష్ పాండ్ తవ్వుతుండగా తనిఖీ చేశారు. కాగా ఉపాధి హామీ పథకం కింద 6 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 3000 పని దినాలు కల్పించేందుకు ఫిష్ పాండ్ పనులు చేపట్టగా, కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతమంది వస్తున్నారని? పని ఎప్పుడు ప్రారంభించారని? మెజర్మెంట్ ఎంత తీసుకున్నారని? అడిగారు. ఎండలకు పనిచేయలేకపోతున్నామని కూలీలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా ఉదయం వచ్చి పని చేసుకోవాలని, తక్కువ పని చేస్తే తక్కువ వేతనం వస్తుందని, అలా కాకుండా ఎక్కువ పనులు చేసుకున్నప్పుడు ఎక్కువ వేతనం వచ్చేలా చూడాలని ఫిష్ పాండ్ తో పాటు, ఫీడర్ ఛానల్ ,ఇతర పనులు చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మస్టర్, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు, తాగునీటిని కల్పించాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ గ్రామంలో కట్టగూరు సుధారాణి అనే లబ్ధిదారు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీని సందర్శించి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం నిర్వహించనున్న గ్రామ సభకు సంబంధించి సర్పంచి తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులతో చర్చించారు. గ్రామసభకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గ్రామ అధికారులు అందరికీ తెలియజేయాలని, అదేవిధంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అందర్నీ గ్రామసభకు ఆహ్వానించాలని, మినిట్స్ రికార్డు చేయాలని ,గ్రామ సభలో ఏమైనా గ్రామ సమస్యలు ఉన్నట్లయితే చర్చించాలని తెలిపారు. కాగా గ్రామానికి సంబంధించి పాఠశాల సమస్యను, విద్యుత్ సమస్యను , పాత బిల్లుల విషయాన్ని సర్పంచ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి యోగ తరగతి గదిని తనిఖీ చేశారు. పాఠశాలలోని తాగునీటి ఆరో ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసుకొని తక్షణమే మరమ్మతులు చేయించాలని, పిఎంసి బోర్డు ఏర్పాటు చేయాలని, డ్యూయల్ డేస్కులను తక్షణమే ఫిట్ చేయించాలని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ను ఆదేశించారు. అనంతరం వంటగదిని, డైనింగ్ ను పరిశీలించి కట్టెలపై వంట వండుతుండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే కట్టెల ద్వారా వండడాన్ని నిలిపివేసి గ్యాస్ పై వండాలని వంట మనుషులను, పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. తెలంగాణ మోడల్ స్కూల్ పిఎం శ్రీ కింద చేపట్టినందున మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలంలోని అడ్లూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శామ్,మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని ప్రైవేటు భవనంలో నిర్మిస్తుండగా ప్రభుత్వము ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అంగన్వాడి కేంద్రం మంజూరు చేసిందని తెలుసుకొని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్ లను, గుడ్లు, బియ్యం, ఆయిల్ తదితర వంట సరుకులను తనిఖీ చేశారు. అనంతరం ఇదే గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనాలను తనిఖీ చేశారు . గతంలో గ్రామానికి 50 డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు కాగా, 25 మాత్రమే పూర్తయ్యాయని, తక్కినవి ఆగిపోవడాన్ని సర్పంచ్ లక్ష్మి ,వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మిషన్ భగీరథ నీరు సగం గ్రామానికి వస్తున్నదని, సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామ సమాఖ్య భవనానికి ఎస్ బి ఎంలో టాయిలెట్లు మంజూరు చేయాలని డిఆర్డిఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దార్ వరప్రసాద్, వల్లాల పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఎంఈఓ సైదులు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.









# సేవలో రాజగోపాల్ రెడ్డి మార్క్

### సుశీలమ్మ ఫౌండేషన్ సేవలను కొనియాడిన అరుణ శంకర్ నాయక్



**అక్షరకలం చౌటుప్పల్**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గుగ్గులోతు అరుణ శంకర్ నాయక్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న పలు సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై వారు చర్చించారు. ?ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన తల్లి పేరిట ఏర్పాటు చేసిన సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో అద్భుతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అరుణ శంకర్ నాయక్ కొనియాడారు. పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు, అద్దాలు మరియు మందుల పంపిణీ, ఆరోగ్యం విషమించిన పేద కుటుంబాలకు ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో ఆపరేషన్లు చేయించి అండగా నిలవడం వంటి పనులను ఆమె ప్రశంసించారు. నియోజకవర్గంలోని నూతన గ్రామపంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె తెలిపారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యేకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేస్తున్న సేవలకు గుర్తింపుగా అరుణ శంకర్ నాయక్ ఆయనకు చిత్రపటాన్ని బహుకరించి గౌరవించారు. ?ఈ కార్యక్రమంలో సోనూనాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల, కళాశాలల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### – అధికారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశం

### – శిథిలమైన భవనాలను పరిశీలించిన ప్రజాప్రతినిధులు

**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం ఆయన దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు ఉర్దూ మీడియం పాఠశాల/కళాశాల భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యా సంస్థల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.



శిథిలమైన స్థితిలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనాన్ని, జూనియర్ కళాశాల గదులను పరిశీలించిన ఆయన, తక్షణమే అవసరమైన అభివృద్ధి పనుల కోసం సమగ్ర ప్రతిపాదనలు (ప్రొపోసల్స్ ) సిద్ధం చేయాలని ఏఈలను, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. భవనాల మరమ్మతులు, కొత్త గదుల నిర్మాణం మరియు విద్యార్థులకు అవసరమైన కనీస వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుమ్ సమీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు నజీర్, మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, పాప నాయక్, రాజు నాయక్, నాయకులు సురేందర్ రెడ్డి, గిరి, మున్సిపల్ ఏఈలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వంద వారాలుగా అన్న ప్రసాద వితరణ

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

అయ్యప్ప స్వామి వారి జన్మదినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో సాహితీ హాస్పిటల్ ఎండి రాముస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు వందల మంది రోగులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాహితీ రాము స్వామి మాట్లాడుతూ అన్న ప్రసాదం ప్రతి బుధవారం హాస్పిటల్లో రోగులకు ఏర్పాటు చేస్తున్నామని అన్న ప్రసాద వితరణ ప్రారంభించి వంద వారాలు పూర్తయిందని అయ్యప్ప స్వామి దయతో భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వృద్ధ తల్లిదండ్రుల ఆలనా- పాలన చూడడం బిడ్డల బాధ్యత -ఆర్డీవో శ్రీదేవి

### నిరుపేదలను ఆదుకోవడంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆదర్శం

### ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

**అక్షరకలం, చండూరు**

ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపాలిటీ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 28 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు ఆర్డీవో శ్రీదేవి హాజరై మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలని ఒక స్పష్టతతో 30 మంది సరియైన పేదలను ఎంపిక చేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని, దానం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని, ఏదో ఒక నెల కాకుండా 28 నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30 మందికి నిత్యవసర సరుకులు పంచడం అభినందనీయమని అన్నారు. పనిచేయడానికి శక్తి లేకుండా కుమారులు, కూతుళ్లు లేని ఒంటరి మహిళలే ఎక్కువగా ఉన్నారని, వృద్ధ తల్లిదండ్రుల ఆలనా పాలన చూడడం బిడ్డల బాధ్యత అని గుర్తు చేశారు. చిన్నతనంలో తల్లిదండ్రులు మనల్ని ఏ విధంగా చూశారో, మన తల్లిదండ్రులు వృద్ధులు అయ్యాక మనం అదేవిధంగా చూడాలని తెలిపారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా ఫౌండేషన్ 28 నెలలుగా 9 లక్షల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. త్వరలోనే వాటర్ ట్యాంక్ సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, బోడ సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.





అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# శ్రమ దోపిడికి పెరిగిన "స్వేచ్ఛ"

## నూతన లేబర్ కోడ్‌లపై కదం తొక్కిన కార్మిక లోకం

## కేంద్రం తీరుపై 'బ్లాక్ డే' నిరసన

## నల్లగొండలో ఐక్య కార్మిక సంఘాల భారీ నిరస

## 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని గర్జన

## ఉద్యోగాల తొలగింపునకు లైసెన్స్ ఇవ్వడమేనా మోదీ ప్రభుత్వ లక్ష్యం.?

## తుమ్మల వీరారెడ్డి ధ్వజం

## తక్షణమే పాత చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్

## హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలకు పిలుపు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

కేంద్ర ప్రభుత్వం నేటి నుండి అమలు చేయబోతున్న నూతన 4 లేబర్ కోడ్లు కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి అని, ఇది చట్టాల మార్పు కాదు. కార్మిక హక్కుల అపహరణ అని, ఈ కోడ్లు కార్మికుల శ్రమను చౌకగా మార్చి, పెద్ద కార్పొరేట్ సంస్థల లాభాల కోసం రూపొందించిన దోపిడీ విధానాలు మాత్రమేనని, దీనిని వ్యతిరేకిస్తూ జాతీయ పిలుపులో భాగంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ సుభాష్ విగ్రహం వద్ద బ్లాక్ డే గా పాటిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరా రెడ్డి, ఏఐటీయూ సి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు బొల్లెరి అంశాలను బలహీనపరచి కార్మికుల హక్కులను తగ్గిస్తున్నారన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంను వెంటనే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను బలోపేతం చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత, గౌరవప్రద వేతనాలు కల్పించాలని, కాంట్రాక్ట్ వ్యవస్థను తగ్గించి పర్మినెంట్ ఉద్యోగాలను పెంచాలియూనియన్




నరసింహ మాట్లాడుతూ కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం ప్రతి కార్మికుడు ఈ పోరాటంలో భాగస్వామి కావాలని పిలుపునిస్తున్నామన్నారు. పని గంటల పెంపు శ్రమ దోపిడీ పెరుగుదలకొత్త కోడ్ల ద్వారా పని గంటలను పెంచే అవకాశం ఉందన్నారు. ఇది కార్మికుల ఆరోగ్యం, జీవన నాణ్యతను దెబ్బతీస్తుందని, ఉద్యోగ భద్రత లేకపోవడం 300 మందికి లోపల ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ప్రభుత్వం అనుమతి లేకుండా ఉద్యోగాలను తొలగించే స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా ఉద్యోగ భద్రత పూర్తిగా నశిస్తుందన్నారు. యూనియన్ హక్కులపై పరిమితులు పెట్టారని కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడం, సమ్మె చేయడం వంటి హక్కులను పరిమితం చేస్తూ కార్మికుల స్వరాన్ని అణచివేయడం జరుగుతోందన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ పెరుగుదలపర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగాలను ప్రోత్సహించడం ద్వారా కార్మికులను అస్థిర జీవితానికి నెట్టివేస్తున్నారన్నారు. వేతనాలు, సంక్షేమంపై దెబ్బమినిమమ్ వేతనాలు, బోనస్, సామాజిక భద్రత వంటి హక్కులను పూర్తిగా రక్షించాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ లేబర్ కోడ్లు కార్మికుల భవిష్యత్తుపై దాడి అని, ఇది కేవలం చట్టాల మార్పు కాదని --కార్మిక హక్కుల అపహరణ. కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా, కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, ఐ ఎన్ టి యూ సి జిల్లా కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకన్న ఐ ఎఫ్ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్,, వివిధ సంఘాల నాయకులు ఏం నందం, సంబి రెడ్డి, సి ఏచ్. అనురాధ, యూసుఫ్, నాగరాజు, నరసింహ , సీతారాములు , శంకర్, ఇందూరి సాగర్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలి

### జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ

యాదాద్రి భువనగిరి అక్షర కలం



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందించే ఏకరూప దుస్తులను నాణ్యతతో తయారు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ అన్నారు. ప్రతీ విద్యార్థి కొలతలు తీసుకుని, ఆ కొలతల ప్రకారమే దుస్తులు కుట్టాలని శిక్షణ పొందుతున్న స్వయం సహాయక సంఘం మహిళలకు సూచించారు. దుస్తులు కుట్టడానికి వాడే దారం, గుండీలు నాణ్యమైన వాటిని ఉపయోగించాలని అన్నారు. దుస్తులకు వేసే కుట్లు కూడా దగ్గరగా వేసి, మధ్యలో చినిగిపోకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళలు తమ స్వంత పిల్లలకు దుస్తులు తయారు చేసిన విధంగా భావిస్తూ, నాణ్యమైన వాటిని అందించాలన్నారు. భువనగిరి పట్టణంలో ఉన్న విదిత కుట్టు శిక్షణా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించి, శిక్షణ జరిగే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి ఏ.పీ.ఎం. పసునూరి రమణ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# భువనగిరి బార్ అసోసియేషన్ కార్యవర్గం పదవీ బాధ్యతల స్వీకారం







యాదాద్రి భువనగిరి అక్షర కలం

భువనగిరి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా నిసంగి విద్య సాగర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కోర్ట్ అభివృద్ధి కోసం మరియు న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు ఎస్. శరద్, ప్రధాన కార్యదర్శి గా మేడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రటరీగా ఉడతల సురేష్ గౌడ్, కోశాధికారిగా చందుపట్ల రజిని, సామ రాజేందర్ రెడ్డి , శంకర్, శ్రీనివాస్ రాంచందర్, మహేందర్ సౌమ్య, వసంత రాణి, ఉమాశంకర్లు ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వంచ దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, లింగారెడ్డి, గోదా వెంకటేశ్వర్లు, హరినాథ్, శంకర్ గౌడ్, రవి కుమార్, లింగయ్య, వెంకటేష్, శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు.

# ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన అదనపు కలెక్టర్

యాదాద్రి భువనగిరి అక్షర కలం

భువనగిరి పట్టణం శివారులోని హన్మాపురం గ్రామంలో గల ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏబీసీ) ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సెంటర్ లో ఉన్నటువంటి సౌకర్యాలను పరిశీలించి జిల్లా లోని ఐదు మున్సిపాలిటీ లు అనగా మోత్కూరు, ఆలేరు, యాదగిరిగుట్ట, భువనగిరి, పోచంపల్లి లకు సంబంధించిన వీధి కుక్కల అన్నింటికీ కూడా ఇక్కడే స్టెరిలైజేషన్ మరియు వ్యాక్సినేషన్ చేయుటకు గాను తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ కొండల్ రావు, సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# క్యాతనపల్లి మున్సిపాలిటీలో పరోక్ష ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01:





ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య సూచించారు. ఏప్రిల్ 4, 2026న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికల దృష్ట్యా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం, ఎన్నికల వేదికలను స్థానిక ఏసీపీ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు, సమావేశ మందిరంలో సక్రమంగా భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేలా వేదిక, మైక్ వ్యవస్థ, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అసిస్టెంట్ ఇంజనీర్‌కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తూ, ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్‌ను సక్రమంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఏసీపీ, సీఐలు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏసీపీ, సీఐ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ట్రాఫిక్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ల బదిలీలు ఘనంగా వీడ్కోలు

ఉప్పల్, ఏప్రిల్ 1(అక్షర కలం): ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లు బదిలీ అయిన సందర్భంగా బుధవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఆర్. బాబ్యా నాయక్ ఖార్కానా పోలీస్ స్టేషన్‌కు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్‌గా, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి. మల్లేష్ కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది వారిని సన్మానించి, సేవలను ప్రశంసించారు. విధుల్లో నిబద్ధతతో పని చేసినందుకు అభినందనలు తెలిపారు. కాగా, ఎన్. గోవర్ధన్ నాయక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు.





అక్షరకలం

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సిఐటియు నిరసన



**ఉప్పల్, ఏప్రిల్ 01, (అక్షర కలం):**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏప్రిల్ 1ను కార్మిక వ్యతిరేక దినంగా పాటిస్తూ బ్లాక్ డేగా ఆచరించారు. రామ్‌రెడ్డి నగర్‌లో జరిగిన ఈ నిరసనలో సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే వెంకన్న మాట్లాడుతూ లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరించేలా ఉన్నాయని విమర్శించారు. ఈ కోడ్ల అమలును తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ జంగయ్య, బి సిద్ధులు, కేలాలు, ఎం కృష్ణ, ఎస్ నరసింహ, సాయి పాష, మధు, సిద్ధు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు నల్గొండ లో త్రిపుర గవర్నర్ పర్యటన

**అక్షరకలం నల్గొండ**

ఈనెల 2 న త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. త్రిపుర గవర్నర్ 2 వ తేదీ ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 11 గంటలకు నల్గొండ చేరుకుంటారని, నల్గొండలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారని ఆయన తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో మణికంఠుని జన్మదిన వేడుకలు



**అక్షరకలం కోదాడ**

కోదాడ పట్టణంలో అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలను మణికంఠ భక్త బృందం చే భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో తెల్లవారుజామునంచే స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపి తిరొక్క పూలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చల్లారాంమూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, కోశాధికారి చంటి, సహాయ కార్యదర్శి సురభి నరసయ్య, మణికంఠ భక్త బృందం అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్ గురుస్వామి, సభ్యులు తూముల శివ ప్రసాద్, రావెళ్ళ కృష్ణ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తమ్మల నాగయ్య వెంకట అవతారం, బరాడి రాము, అర్చకులు వివేక్ శర్మ, దివాకర్ శర్మ కౌన్సిలర్ చీమ నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జంతు ప్రేమతో పశు ఔషధ విరాళం

**-- ఔషధ దాతృత్వం మూగజీవాలకు ప్రాణదానమే**

**డాక్టర్డా పి పెంటయ్య**

**అక్షరకలం కోదాడ**



కోదాడ పట్టణం ప్రాంతీయ పశు వైద్యశాలలో పశు ప్రాణసంరక్షణ, పశు పోషకులకు చేయూతతో లాభసాటి పశు పోషణ లక్ష్యంగా నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ సేవలకు ఆకర్షితులైన కోదాడ పట్టణ వాసి నిస్సార్ అహ్మద్, తాను సైతం జంతు ప్రేమలో ముందుంటానని, పశువులకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగానికి కావలసిన అత్యవసర పశు ఔషధాలను విరాళంగా అందించిన సందర్భంగా వారిని అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య అభినందించారు. దాతల సహకారంతో నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ సేవలను ఇటీవల జిల్లా కలెక్టర్ సైతం ప్రశంసించారని, నిస్సార్ అహ్మద్ విరాళం విలువైనదని, పశు ఔషధ బ్యాంక్ ద్వారా మూగ జీవాల రక్షణకు సహకరిస్తున్న దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో సిబ్బంది రాజు, చంద్రకళ, శివ, సాగర్, నజీర్ పాల్గొన్నారు.

## హింసాత్మకంగా మారిన అడ్లూరు గ్రామం

**---పోలీసు పహారాలో గ్రామస్తులు**

**అక్షరకలం కోదాడ**

సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో పాత కక్షలు మరోసారి బయటపడి గ్రామం హింసాత్మకంగా మారింది. రెండు రోజుల వ్యవధిలోనే వరుసగా జరిగిన దాడులతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు.గతంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో నిధుల దుర్వినియోగంపై ప్రశ్నించిన ఉపసర్పంచ్ వర్గీయులపై సర్పంచ్ వర్గీయులు కర్రలు, రాళ్లతో దాడి చేయడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఇది మరవకముందే మంగళవారం రాత్రి మరో దాడి చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ భర్తపై ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ముందుగా బాధితుడి కళ్లలో కారం చల్లి, అనంతరం ఇనుప రాడ్లతో తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. ఈ దాడిలో బాధితుడికి తీవ్ర గాయాలు కావడంతో, స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా, అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో, పోలీసులు పహారా ఏర్పాటు చేసి గ్రామస్తుల భద్రతను పర్యవేక్షిస్తున్నారు. అయినప్పటికీ గ్రామస్తులు ఇంకా ఆందోళనలోనే ఉన్నారు.



# రైతును ఆర్థికంగా బలోపేతం చేసేందుకే మొక్కజొన్నకు గిట్టుబాటు ధర ప్రకటించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

**అక్షరకలం / ఇల్లందు.**

రైతును ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మొక్కజొన్న చేతికి వచ్చే ప్రారంభ దశలోనే క్వింటాకు గిట్టుబాటు ధర రు.2,400



ల ను ప్రకటించి రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరూపించుకుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పేర్కొన్నారు. తొలుత ఇల్లందు పట్టణం ఒకటో వార్డు లోని సత్యనారాయణపురంలో శాసనసభ్యులు కోరం కనకయ్య నిరుడు అనిత సైదులు దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై లబ్ధిదారురాలు నిరుడు అనిత



దంపతులచే గృహప్రవేశం చేయించారు. అనంతరం మండలంలోని చల్ల సముద్రం, కొమరారం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తదనంతరం తిరిగి ఇల్లందు మార్కెట్ యార్డులోని మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మొక్కజొన్న పంట చేతికొచ్చే ప్రారంభ దశలోనే ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాకు 2,400 గిట్టుబాటు ధరను ప్రకటించిందని మొక్కజొన్న రైతులకు ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి మంత్రివర్యులతో మాట్లాడి ఇల్లందు మండలంలో మూడు కేంద్రాలు, టేకులపల్లి లో మూడు కేంద్రాలు, బయ్యారం మండలంలో ఐదు కేంద్రాలు, గాల్లో రెండు కేంద్రాలు, కామేపల్లి లో మూడు కేంద్రాలను మంజూరు చేయించి అనుమతి తీసుకున్నామని ఇల్లందు నియోజకవర్గ రైతును రాజును చేయాలని నియోజకవర్గ రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఉద్దేశంతో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో తమ మొక్కజొన్న పంటను అమ్ముకోవాలని దళారులను గ్రామాలను రానీయకుండా కట్టుబాటుతో కొనుగోలు కేంద్రాలలో అమ్ముతే లాభపడతారని కోరం కనకయ్య అన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల మేలు కోసం పంట చేతికి వచ్చే దశలో ఆలోచించి ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో తమ సరుకు నమ్ముకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం రైతుల వ్యవసాయదారుల ఆధునిక పనిముట్ల విషయంలో ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజను కొనుగోలు చేయాలని ఉద్దేశంతోనే త్వరితగతిన మొక్కజొన్న పంట రైతుల అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని ఆయన సూచనలు చేశారు. ఎండాకాలంలో వచ్చే అకాల వర్షాలకు నష్టపోకుండా మొక్కజొన్న పంటలను కాపాడుకోవాలని ఆయన కోరారు. రైతులు ఒకే పంట పై ఆధారపడకుండా ఆయిల్ ఫామ్ పంటలను లేక మరే ఇతర అంతర పంటలను పండించెందుకు అధికారుల సూచనలతో వ్యవసాయ మేలుకవలను నేర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమ సభ లో రైతులను ఉద్దేశించి ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు ప్రాథమిక సహకార సంఘం( పి. ఏ.సి ఎస్) చైర్మన్ మెట్ల కృష్ణ, అగ్రికల్చర్ ఏడి లాల్చంద్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఇల్లందు పిఎసిఎస్ సెక్రటరీ హీరాలాల్, సీనియర్ నాయకులు కిన్నెర నర్సయ్య, ఇల్లందు కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షురాలు జి.కమల, ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్లు మెరుగు కార్తీక్, మొహమ్మద్ జాఫర్ మిట్టపల్లి సర్పంచ్ నాగార్జున,ఎమ్మెల్యే పి ఏ రాజేష్, సత్యనారాయణపురం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరసంగి వెంకన్న, సిహెచ్. వెంకన్న సర్,కాశి బోయిన వెంకన్న, ఘనపారపు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01:**





ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులు, తరగతి గదులు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహశీల్దార్ తో కలిసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కార్యాలయ హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించని 11 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని బట్వాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15 రోజుల కార్యచరణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను ఉచితంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ఇకపై 'ఈ-ఆఫీస్' ద్వారానే

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**అక్షరకలం యాదాద్రి భువనగిరి**

జిల్లాలో పారదర్శకత, వేగవంతమైన పాలన కోసం అన్ని ప్రభుత్వ శాఖల ఫైళ్లను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.



బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం నుండి అన్ని శాఖల్లో ఈ-ఆఫీస్ విధానం తప్పనిసరి అని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల నుండి సాధారణ పరిపాలన, రెవెన్యూ, భూసేకరణ మరియు కోర్టు కేసుల వరకు అన్ని ఫైళ్లు ఆన్‌లైన్ ద్వారానే పరిష్కరించాలి. అధికారులకు ప్రత్యేక మెయిల్ ఐడిలు, డిజిటల్ సంతకం కోసం టోకెన్లు జారీ చేయడం జరిగింది. ఈ విధానం వల్ల ఫైళ్ల కదలిక వేగవంతం అవ్వడమే కాకుండా, పర్యవేక్షణ సులభతరం అవుతుంది. ?అనంతరం ఈ-ఆఫీస్ నిర్వహణపై అధికారులకు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో జయమ్మ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**కుల సంఘాల, అధికారులు ప్రజాసంఘాల నాయకులు హాజరుకావాలి**

**జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ పి సాహితీ**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

బహుజన నాయకులు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఎప్రిల్ 2, 2026 గురువారం రోజున ఉదయం 11 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి. సాహితీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి వేడుకలకు బిసీ, ఇతర కుల సంఘ నాయకులు, ప్రజలు, అధికారులు, అనధికారులు , ప్రజా సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

## భూ సర్వేకు సహకరించండి

**మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్**

**మందమర్రి, ఏప్రిల్ 01 అక్షర కలం ప్రతినిధి:**

మండలంలోని క్యాతనపల్లి తిమ్మాపూర్ గ్రామం గుండా వెళ్తున్న జాతీయ రహదారి (ఎన్హెచ్ 63) లో భూములు కోల్పోతున్న రైతులందరూ భూమి సర్వేకు సహకరించి, సర్వే చేయించుకోగలరని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ బుధవారం ప్రకటనలో కోరారు. ఎన్హెచ్ 63 లో భూములు కోల్పోతున్న రైతుల భూమిని పరిశీలించి, ఎవరి భూమి ఎంత కోల్పోతున్నారో సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ సర్వే నిమిత్తం ఇప్పటివరకు సుమారు ఇంకా 23 మంది రైతులు, భూ యజమానులు, భూమి కోల్పోతున్న బాధితులు తమ భూమిని క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బందికి చూపించలేదని తెలిపారు. రైతులు, భూమి కొనుగోలుదారులు సహకరించి, మండల తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ ను సంప్రదించి, భూమి సర్వే చేయించుకోగలరని కోరారు.



## కన్నుల పండువ గా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు...

### అయ్యప్ప పీఠాల గురుస్వాములు, భక్తుల ఆధ్వర్యంలో 3వేల మందికి అన్నప్రసాద వితరణ..

### భక్తి శ్రద్ధలతో మణికంఠుడిని దర్శించుకున్న భక్తులు.





**అక్షర కలం/ పినపాక.**

శరణ్యాయ హరిహరసుతాయ స్వామినే పదద్వంద్వయుగే నిత్యం నమో ధర్మశాస్త్రయే। కలౌ యుగే క్షేమకరాయ విఘ్నహర్తే స్వామి శరణం అయ్యప్పా!" అంటే హరిహరసుతుడైన అయ్యప్ప స్వామికి నేను శరణాగతుడను. అయ్యప్ప స్వామి యొక్క దివ్య పాదయుగాలకు నేను ఎల్లప్పుడూ వందనం చేస్తున్నాను.కలియుగంలో భక్తులకు క్షేమాన్ని అందించే, విఘ్నాలను తొలగించే ధర్మశాస్త్రునికి నా నమస్కారాలు."స్వామి శరణం అయ్యప్పా" అని హృదయ పూర్వకంగా శరణం కోరుతున్నాను. అని అర్థం.అలాంటి లోక రక్షకుడు శ్రీ మణికంఠ స్వామి చైత్ర మాస ఉత్తరా నక్షత్రం జన్మదిన వేడుకలను మండలంలోని అయ్యప్ప పీఠాల గురుస్వాములు,భక్త జనుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వేదికలో ఉదయం నుంచి అర్చకులు ఉప్పల శ్రీకర్, అద్వైత్ శర్మలు శ్రీధర్మశాస్త్రా యైన అయ్యప్పస్వామికి ప్రత్యేక కలశ పూజలు,విగ్రహానికి అష్ట దశ ద్రవ్యాలతో అభిషేకాలు,అష్ట దిక్పాలకులు లోకాన్ని రక్షించే దేవతల మంత్రోచ్చారణతో హోమం జరిపించారు.ముందుగా అర్చకులు గణపతి మంత్రోచ్చరణతో ఉత్సవ మూర్తుల విగ్రహాలను ప్రతిష్టించి పుష్పాలతో అభిషేకం చేసి పూల మాలలు వేసి కన్నుల పండువగా అలంకార ప్రియుడిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వడ్డించిన వంటకాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి తీర్థ ప్రసాదా లు స్వీకరించారు.అనంతరం మండ లంలోని పీఠాల గురుస్వాము లు,భక్త జనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదంను మూడు వేల మందికి పైగా భక్తులు,పురజనులు స్వీకరించి స్వామి వారిని దర్శించు కుని కృపకు ప్రాతులయ్యారు.

## ముఖ్యమంత్రిసహాయనిధిచెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా,, తెల్లం.వెంకట్రావు,





**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం నియోజకవర్గం కుచెందినలబ్ధిదారులుకు ముఖ్యమంత్రిసహాయనిధి(సిఎంఆర్ఆఫ్)నుంచిమంజూరైన ఆర్థిక సహాయం చెక్కులనుఎమ్మెల్యేతెల్లం.వెంకట్రావ్,ఎమ్మెల్యేక్యాంపుకారా ్యలయంలోఅందజేశారుఅనారోగ్యం మరియు అత్యవసర వైద్య చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న సహాయం ఎంతో ఉపయుక్తమని ఎమ్మెల్యేతెలిపారు.అర్హులైనప్రతిపేదకుటుంబంప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.ఈసందర్భంగాలబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే తెల్లం.వెంకట్రావ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అవసరమైన వారికి ప్రభుత్వ సహాయం అందేలా అధికారులు చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్,, తెల్లం.వెంకట్రావు, అన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

**అక్షర కలం/ తల్లాడ:**

తల్లాడ మండలం కలకొడిమకు చెందిన, ప్రైవేట్ న్యూస్ వెబ్‌సైట్‌లో డెస్క్ జర్నలిస్ట్‌గా పని చేస్తున్న పాపినేని అనంతలక్ష్మి భర్త నాగేశ్వరరావు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఈ రోజు మరణించారు. ఈ విషాద వార్త తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా అనంతలక్ష్మిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె భర్త మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు



# విభజన హామీలు అమలు చేయాలి..

### తెలంగాణకు న్యాయం చేయండి

### లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

### ఖమ్మం, పాలమూరును పట్టించుకోండి

### భద్రాచలం నుంచి ఆంధ్రా లో కలిసిన నాలుగు గ్రామపంచాయతీలను తిరిగి ఇచ్చేయండి

### కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేసి, కేటీపీఎస్ విస్తరణ పై దృష్టి సారించాలని గళమెత్తిన రామసహాయం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో బుధవారం గళమెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. హామీలు కాగితాలకే పరిమితం కావద్దు విభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి విద్యాసంస్థలు అవసరం తెలంగాణలో ఎన్ఐటి (టీ×), ఐఐఎం (××వీ), ఐఐఎస్ఇఆర్ (××ాజు=), సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు.

పారిశ్రామికాభివృద్ధి, ఐటీ విస్తరణ

ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని,



హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రస్తావన మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఎప్పుడు..?

సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. నీటి వనరులపై న్యాయం

గోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు.

కేటీపీఎస్ కు సంబంధించి..

కేటీపీఎస్ (ఖూూ) థర్మల్ పవర్ స్టేషన్‌కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి

రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం.. అదనపు నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ కావాల్సిందే..

వరంగల్‌కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం మరియు ఆదిలాబాద్/పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

లి మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు.

భద్రాచలం గ్రామాల సమస్యపై..

రెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు.

ఏపీ సోదర, సోదరీమణులారా..

అది బ్లాక్ డే కాదు..

రెండు రాష్ట్రాల అభివృద్ధికి చక్కటి అవకాశం

ఆంధ్రప్రదేశ్ సోదర సోదరీమణులారా.. అని పేర్కొని ప్రత్యేకంగా విన్నపం చేస్తూ... రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు.

సమాన న్యాయం చేయాలి..

ఆంధ్రప్రదేశ్‌కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## గిరిజన మహిళల జీవనోపాధి కి చేయూత.. ఐటిడిఎ. పిఓ. బి.రాహుల్,

**అక్షర కలం / భద్రాచలం**

సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలు మరియు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలువారుతయారుచేసేనిత్యవసర సరుకులు మధ్య దళారులపాలు కాకుండా భద్రగిరి మార్ట్ లో అందించి వారిజీవనోపాధికిచేయూతఅందించడానికిభద్రగిరిమార్ట్ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భవాని శంకర్ కుతెలిపారు. బుధవారంనాడుభద్రాచలంపట్టణంలోని ఆర్గానిక్ మరియుగిరిజనమహిళలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు వారు తయారు చేసి భద్రగిరి మార్టులో ఏర్పాటుచేసిననిత్యవసరసరుకులను పరిశీలించడానికి వచ్చిన సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భవాని శంకర్కు భద్రగిరి మార్ట్ లోని న్యూట్రిషన్ మరియు ఆర్గానిక్ సంబంధించిన ఇతర నిత్యావసర సరుకులను గిరిజన మహిళలు తయారు చేసిన విధానము ఆర్గానిక్ సంబంధించిన ఆహారపదార్థాలువివరాలువిపులంగా తెలియజేసిన అనంతరం పిఓ మాట్లాడుతూ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలునెలకొల్పుకున్నమహిళలకు మార్కెట్ సౌకర్యం సరిగాలేకపోవడంతో వారు తయారు చేసిన ఆహార పదార్థాలు ఇతర నిత్యవసర సరుకులు అమ్ముకొని జీవనోపాధి పొందడం





సమస్యగా ఉందని కొందరు మహిళలు తన దృష్టికి తీసుకురాగా,వారు తయారు చేసిన పలు రకాల న్యూట్రిషన్ కి సంబంధించిన ఆహార పదార్థాలు, ఆర్గానిక్ ద్వారా పండించిన బియ్యం పప్పుదినుసులుఇతరత్ృఐధాన్యాలుసమృద్ధిగాలభిస్తున్నట్టుతెలుసుకొని వారికి సరియైన మార్కెట్ సౌకర్యం కల్పించాలనె దృక్పథంతో ఐ టి డి ఏ యూనిట్ అధికారుల సహకారముతో భద్రగిరి మార్టును ప్రారంభించామని,ప్రజల నుండి కూడా మంచి స్పందన వచ్చిందని ఆయన అన్నారు.అనంతరం సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భద్రగిరి మార్ట్ లోని నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటి తయారీ విధానము గురించి అడిగి తెలుసుకున్న అనంతరం గిరిజన మహిళలు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు మంచి తోడ్పాటు అందించి వారు తయారు చేసిన నిత్యవసరసరుకులుతినుబండారాలు మంచి ప్రాచుర్యం లోకిరావడానికి తప్పకుండా మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని, భద్రగిరి మార్ట్ ప్రారంభించి గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఐటీడీఏపీవోకుప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయనఅన్నారు. అనంతరం భద్రగిరి మార్ట్ లో ప్రజలకు అందుబాటులో ఉంచిన ఇతర ఆర్గానిక్ నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలు అమ్మకాలగురించి మరియు ప్రజల యొక్క స్పందన ఏ విధంగా ఉన్నదని సంబంధితభద్రగిరి మార్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకుని, నిత్యవసరసరుకులుప్రజలుకొనుగోలుచేసినవెంటనేవాటికిసంబంధించి నబిల్లులుఅందజ ేయాలనిర్యాకులలో మాత్రం నిత్యవసర సరుకులు అయిపోయిన కొద్దీ వెంటనే భర్తీ చేయాలని అవసరమైతేఅడ్వాన్సుగా సంబంధిత గ్రూపులకు ఆర్డర్ ఇచ్చి సకాలంలో అందించేలా చూడాలని అన్నారు.ప్రజలుఅడిగినప్రతివస్తువు దొరికేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,ఏపీవో పవర్ వేణు,జేడీఎం.హరికృష్ణ,డి ఎం జి సి సి సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ,జిసిసి మేనేజర్ జయరాజ్,భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి,డిపిఎం నర్సయ్య,ఏపీఎం వెంకన్న,మరియుసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01:**

ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రాంప్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘాలు, స్టార్టప్ లను ఎంఎస్ఎంఈలుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం




ద్వారా మహిళలు వివిధ వ్యాపారాలు చేసేందుకు గాను రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబ పోషణకు కృషి చేయాలని తెలిపారు. ఎంచుకున్న రంగంలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు విద్యార్థుల దుస్తుల తయారీకి అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో అందించారని తెలిపారు. ఎంఎస్ఎంఈ కార్యక్రమంలో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహకంలో భాగంగా రాంప్ పథకంలో ఎంఎస్ఎంఈ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ సంయుక్తంగా రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కృషి చేస్తున్నాయని తెలిపారు. 1 వేయి 500 స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళల నేతృత్వంలో ఉన్న 500 అంకుర సంస్థల అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ 15 రోజుల పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 500 కోట్ల దేవాదాయ భూమిపై మున్సిపల్ అధికారుల కళ్ళు మూసుకుపోయాయా?

## - అదనపు కలెక్టర్ విన్నవించిన వాకిటి అంజనేయులు ముదిరాజ్.






**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్, 01)**

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని చారిత్రాత్మక పడమటి ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందిన అత్యంత విలువైన 8 ఎకరాల 24 గుంటల భూమిని (సర్వే నంబర్ 35) ఆక్రమణదారుల నుండి కాపాడాలని డిమాండ్ చేస్తూ, జ్యోతిరావుపూలే బి.సి. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో నేడు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గౌరవనీయులైన జి. ఫణీంద్ర రెడ్డి , మెమోరాండం సమర్పించడం జరిగింది.జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంపై ధ్వజం: "మక్తల్ మున్సిపల్ కమిషనర్ గారు స్వయంగా సర్వే నంబర్ 35లోని నిర్మాణాలను 'అనధికారికం' అని తెలుస్తూ గతేడాది నవంబర్ 15నే షోకాజ్ నోటీసులు ఇచ్చారు. నోటీసు ఇచ్చి నెలలు గడుస్తున్నా, క్షేత్రస్థాయిలో ఆ 4 రేకుల షెడ్లను/షట్టర్లను ఎందుకు తొలగించడం లేదు? మున్సిపల్ అధికారులు ఆక్రమణదారులకు తొత్తులుగా మారారా?" అని అంజనేయులు ముదిరాజ్ ఘాటుగా ప్రశ్నించారు.దేవుని సొత్తు దోపిడీ, హైవే పక్కన ఉన్న సుమారు 500 కోట్ల విలువైన భూమిని ప్రైవేటు వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటే, అడ్డుకోవాల్సిన దేవాదాయ శాఖ మరియు మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు.ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదు, ఈ భూమి రక్షణ కోసం ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి కి, మంత్రి వాకిటి శ్రీహరి కి, ఎంపీ డీకే అరుణమ్మ కి మరియు కలెక్టర్ కార్యాలయానికి పోస్ట్ ద్వారా ఫిర్యాదులు చేసినా, స్థానిక అధికారుల వైఖరిలో మార్పు రాలేదని ఆయన మండిపడ్డారు.

అదనపు కలెక్టర్ కి విన్నపం, స్థానిక సంస్థల పర్యవేక్షకులుగా అదనపు కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకుని, మున్సిపల్ చట్టం ప్రకారం ఆక్రమణలను కూల్చివేయాలని కోరారు.

డిమాండ్లు,

1. మక్తల్ మున్సిపాలిటీ అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఆ 4 అక్రమ షెడ్లను తొలగించాలి.
2. దేవాదాయ భూమిపై సమగ్ర విచారణ జరిపి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.
3. ఆక్రమణలు తొలగించకపోతే భక్తులందరినీ ఏకం చేసి కలెక్టరేట్ ముట్టడి చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంఘం ఊట్కూర్ మండల అధ్యక్షులు ఉప్పరి నరసింహులు, పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వార్షికోత్సవ మహోత్సవం

## పుణ్య దంపతులైన సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలి

## 15,000/- రూపాయల విరాళం అందించారు

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 01:**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో తేదీ 29.03.2026 ఆదివారం నుండి 03.04.2026 శుక్రవారం వరకు జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వార్షికోత్సవ మహోత్సవంలో ప్రముఖ నాయకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు తరతరాలుగా అనావాయితీగాకొనసాగుతున్నాయి.



ప్రతి సంవత్సరం శ్రీ రామనవమి అనంతరం వచ్చే ఏకాదశి రోజు నుండి ఆరు రోజుల పాటు గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేకత.భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అనంతరం అక్కడి నుండి వచ్చిన తలంబ్రాలతో ఇక్కడ కూడా స్వామివారి కళ్యాణం జరిపి ఉత్సవాలను ప్రారంభించడం ఈ గ్రామపు విశేషం.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామస్తులు అందరూ ఏకతాటిపై ఉండి ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉందని, పుణ్య దంపతులైన సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. అనంతరం ఆయన వార్షికోత్సవాల నిర్వహణకు ?15,000 రూపాయల విరాళం అందజేశారు. ఈ సహకారం పట్ల గ్రామస్తులు వంగ రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోక మహిపాల్ గౌడ్,తిరుపతియాదవ్,మల్లారెడ్డి,సూర్యంరెడ్డి,నాంపల్లివెంకటేష్,యాదగిరి,రంజిత్, భూపతి రెడ్డి,తిరుపతియాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టంపై హర్షం

## - న్యాయవాది కోంద్రోన్ పల్లి గిరిబాబు

**ఉప్పల్, ఏప్రిల్ 01(అక్షర కలం):**

రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని న్యాయవాదులు తెలిపారు. గతంలో గట్టు వామన్‌రావు, నాగమణి హత్య, ఇటీవల స్వప్న కుమారి హత్య వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు న్యాయవాది కోంద్రోన్ పల్లి గిరిబాబు మాట్లాడుతూ సీఎం అనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, ఆరోగ్య కార్డులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.



# పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సంచలన ఆరోపణలు

## హరీష్ రావు, గూడెం మహిపాల్ రెడ్డి పై భూకబ్జా, స్కామ్ ఆరోపణలు!

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

అసెంబ్లీలో హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా స్పందించిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, హరీష్ రావు గూడెం మహిపాల్ రెడ్డి పై తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన దేవాలయం లాంటి అసెంబ్లీలో దొంగల గురించి మాట్లాడవద్దని" అంటూ ఆయన స్పీచ్ ప్రారంభించారు.

**కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రధాన ఆరోపణలు:**

తన రాజకీయ చరిత్ర తన కుటుంబం ఆస్తులు అమ్మి పేదలకు సాయం చేసిన చరిత్ర అని, హరీష్ రావు తన మామ కేసీఆర్‌ను అడగమని సవాల్ విసిరారు.

మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా అగాహన లేదని, పూటకో మాట మాట్లాడి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.కోచింగ్ తీసుకోవాల్సింది తాను కాదు, హరీష్ రావు తీసుకోవాలని ఎద్దేవా చేశారు.1993 లే-ఔట్‌లో 62



సర్వే నంబర్ 5 ఎకరాలు శంకర్ లాల్ భూమికి చెందినవి. 63, 64 సర్వే నంబర్లుగా ఎందుకు మార్చారో ప్రశ్నించారు. పాత లే-ఔట్ 158 ప్లాట్‌ను కొత్త లే-ఔట్‌లో 63,64 సర్వే నంబర్‌గా మార్చి అమ్మేశారని ఆరోపించారు.ఇంద్రేశం 453 ఎక్సైజ్ భూమిని కబ్జా చేశారని, కంజర్లలో ఒక లక్ష గజాలు కబ్జా చేశారని, అమీన్‌పూర్ 200 అడుగుల రోడ్డులో 20 వేల గజాల గూడెం మధుసూదన్ రెడ్డి కబ్జా చేశారని ఆరోపణలు.వందల కోట్లు సంపాదించుకుని ఎలాపడితే అలా మాట్లాడుతున్నారని, అది నడవదని వ్యాఖ్యానించారు.తన సర్పంచ్ పదవి తొలగించడానికి హరీష్ రావు ఒత్తిడి చేశారని, "నువ్వు ఎమ్మెల్యేగా పోటీ వస్తానని, బీఆర్ఎస్‌కి రావాలని" బెదిరించారని ఆరోపించారు.తన అనుచరుల్లో 2001 తెలంగాణ ఉద్యమం నుంచి ఎవరైనా ఉన్నారా అని సవాల్ చేశారు. "నిజమైన ఉద్యమకారుల కోసం పని చేయమని" అడిగారు.మార్కెట్ కమిటీలో 308 లైసెన్సులు ఇచ్చి 20-25 కోట్ల స్కాం చేశారని ఆరోపించారు. లైసెన్సులు తీసుకుని అమ్ముకున్న వారిని వదలకూడదని, వార్తలుగా పంపాలని కోరారు."నువ్వు మనిషి అయితే రేపు తడి బట్టలతో శివాలయంలోకి రా, నేను వస్తా" అంటూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సవాల్ చేశారు.కాటా శ్రీనివాస్ గౌడ్ పదవుల కోసం అమ్ముడు పోయే వ్యక్తి కాదు, ప్రజల కోసం పని చేసేవాడని తనను తాను సమర్థించుకున్నారు. కాటా దర్శన్ గౌడ్ కుటుంబం గురించి తెలుసని చెప్పారు.కాంగ్రెస్ 10 రోజుల ముందు టికెట్ ఇచ్చి ఉంటే హరీష్ రావు ఇప్పుడు ఎమ్మెల్యే కాదని వ్యాఖ్యానించారు.గత రెండు సంవత్సరాలుగా హరీష్ రావు అవినీతి, అరాచకాలు బయటపెట్టడమే తన పని అని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అడిగినా హరీష్ చరిత్ర చెబుతారని వ్యాఖ్యానించారు."దొంగ ఉద్యమకారుల కోసం కొట్లాడి నిన్ను నువ్వు తక్కువ చేసుకుంటున్నావు. నిజమైన ఉద్యమకారుల కోసం పని చేయమని అడుగుతున్నానని అన్నారు.ఈ స్పీచ్ పటాన్‌చెరు రాజకీయాల్లో తాజా ఉద్రిక్తతను మరింత హరీష్ రావు వైపు నుంచి ఇంకా స్పందన రాలేదు. ఈ ఆరోపణలు రాజకీయ ప్రచారంగా చూడాలా లేక వాస్తవాలు ఉన్నాయా అనేది విచారణ అవసరం అని కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పీ డాక్టర్ వినీత్.

## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం.



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్ 01)**

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ ఏప్రిల్ 30వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# ఖమ్మం జిల్లా జైలు వద్ద ఖైదీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**

ఖమ్మం జిల్లా జైలు వద్ద ఖైదీల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంప్ ను బస్తీ దవాఖాన రామన్నపేట



సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, నర్సింగ్ ఆఫీసర్, ఎం వి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆరోగ్య పర్యవేక్షకుడు మాణిక్యం, ఎ ఎన్ ఎం చిలకమ్మ మరియు జైలు వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది సహకారం అందించారు.ఈ మెడికల్ క్యాంప్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ రామారావు గారు మరియు జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గారు సందర్శించి ఖైదీల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఖైదీలకు అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

# కుషాయిగూడ డిపోకు బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా చక్రపాణి గౌడ్



**ఉప్పల్, ఏప్రిల్ 01(అక్షర కలం):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం కుషాయిగూడ డిపో గౌరవ అధ్యక్షుడిగా పనగట్ల చక్రపాణి గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వేణుగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సభ్యులను పరిచయం చేశారు. అనంతరం మల్లన్న మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, యాజమాన్యంతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ, పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా రైతుబంధు మెడికాయల వెంకటేశంను పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 01:**

సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలం సికింద్లపూర్ గ్రామానికి చెందిన మాజీ



సిద్దిపేట జిల్లా రైతు బంధు సభ్యులు మెడికాయల వెంకటేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసి, వారిని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# టెస్ట్ నిర్వహించి ఎంపిక చేయడం జరిగింది ఐటిడిఏ. పిఓ. బి.రాహుల్,

**అక్షర కలం / భద్రాచలం**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న క్రీడా పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి బాల బాలికలకు బ్యాటరీ టెస్టు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కిన్నెరసాని, కచేనపల్లి క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాలబాలికలకు తొమ్మిది రకాల బ్యాటరీ టెస్ట్ నిర్వహించి కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు నలభై మంది,కిన్నెరసాని క్రీడా పాఠశాల బాలురు నలభై మందిని ఎంపిక చేసి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పించడం జరిగిందని అన్నారు. ఈ ఎంపికలు దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్,క్రీడలఅధికారిగోపాలరావు,ఏ సీఎంఓ రాములు,ఏ ఎస్ ఓ వెంకటనారాయణ,రాంబాబు,మరియు తొమ్మిది మంది పిడి,పి ఈ టి ల సారథ్యంలో ఈ ఎంపిక పోటీలు నిర్వహించినిష్ణాతులైనబ ాలబాలికలను తీసుకోవడంజరిగిందనిఅన్నారు. కిన్నెరసానిక్రీడాపాఠశాలబాల ుురునూటఐదుమంది,కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు డెభై రెండు మంది ఎంపికలలో పాల్గొనగా అన్ని రకాల టెస్టులు నిర్వహించి నలభై మంది చొప్పున రెండుపాఠశాలల్లోకలిపిఏనభైమందినిఎంపికచేయడం జరిగిందని ఆయన అన్నారు.



అక్షరకలం

APTELRNI No. 2009/27246

# జిల్లా నెట్ బాల్ క్రీడాకారుల ప్రతిభ

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,01)**



ధన్వాడ: నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం విద్యార్థులు కిషన్, మోహన్, హర్ష వర్ధన్ జాతీయస్థాయి నెట్ వాల్ పోటీలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉత్తర ప్రదేశ్‌లో మార్చి 29 నుండి 31, 2026 వరకు నిర్వహించిన 4వ జూనియర్ నేషనల్ మిక్స్‌డ్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్లో రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించడం ఎంతో గర్వకారణం. వారి కృషి, పట్టుదల మరియు జట్టు భావనకు ఇది నిదర్శనం. ఈ విజయంతో తమ సంస్థకు, జిల్లాకు మరియు రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డా. ఎస్. రమేష్, అధ్యక్షుడు డా. ఎం. రామ్ మోహన్ గౌడ్, కార్యదర్శి ఎం. రాజారం, సీనియర్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు పీఈటీ అంజనేయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వారికి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రైతుల సమస్యలు పరిష్కరించడమే మా ప్రధాన ఎజెండా**

**పాలకవర్గ భేటీలో చిన్నకోదూరు ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్**




**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 01:**

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రైతులపై చిత్త శుద్ధితో రైతును రాజు చేయడమే లక్షంగా ముందుకు వెళుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మార్కెట్ కమిటీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశం లో అయన మాట్లాడుతూ గత బి ఆర్ స్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు కాంగ్రెస్ రైతు ప్రభుత్వం లో పునరావృతం కాకుండా రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారం తో రైతుల సమస్యలు తీర్చుకుంటూ ప్రభుత్వనీకి రైతులకు మధ్య వారధిగా పనిచేస్తు తమ పాలక వర్గం ముందుకు వెళుతుందన్నారు. అంతేకాకుండా ఈ పాలకవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండా గా చర్చించినా విషయలపై ఆయన స్పందిస్తూ రాబోయే వారం రోజుల్లో రైతుల పంటా చేతికి వచ్చే సమయానికి రైతులకు కొనుగోలు సెంటర్ విషయంలో తూకం,ప్యాడి క్లినర్ లు, బార్ధన్, రైస్ మిలర్లు విషయం లో రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారన్నారు. అలాగే గంగాపూర్ లో మూత పడిన మిర్చి మార్కెట్ సమస్య పరిష్కరిస్తు తొందరలోనే ప్రారంభిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్, డైరెక్టర్లు నముండ్ల వినోద్, రాజ వర్ధన్ రెడ్డి, విజయ్ రెడ్డి, పాకాల భూపతి రెడ్డి, మహమ్మద్ సలీం, తాళ్లపల్లి రాజు, సింగిరాల బాల్లక్ష్మి, దేవరాయ సోనీ, ద్యావ కరుణాకర్, మాచిరెడ్డి మహిపాల్ రెడ్డి, రాగుల అశోక్, గుండెల్లి నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులకు అవగాహన సదస్సు ;



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,ఎప్రెల్,01)**

మరికల్ మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల లెవల్ అధికారులకు 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు' కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. రేపు గురువారం (ఏప్రిల్ 2) అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి శాఖల వారీగా అభివృద్ధి పథకాలు, చేపట్టిన పనుల వివరాలు ప్రజలకు తెలియ జేయాలని సూచించారు. ఈ సదస్సును మరికల్ మండల ఇన్చార్జి ఎంపీడీవో ఏం. పావని నిర్వహించారు. ఈ గ్రామసభల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి మండల అధికారులకు వివరించి, స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఈ పాల్గొన్నవారు మరికల్ మండల తాసిల్దార్ రామకోటి, మరికల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రాములు ,మరికల్ మండల ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామపంచాయతీల అభివృద్ధికి మరింత శక్తి పెరుగుతుందని అంచనా.

# బద్ది పల్లి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జంగం రెడ్డి పల్లి బాలు...

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్ 01)**



మరికల్; కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దిపల్లి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో నర్వ మండలంలోని జంగం రెడ్డి పల్లి గ్రామంలో మృతి చెందడం జరిగింది. బద్ది పల్లి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నర్వ మండలంలో మంచి పట్టుగా,చురుకైన వ్యక్తిని అని ఆయన మృతితో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రెడ్డి బాలరాజు అన్నారు. బద్దిపల్లి వెంకటరెడ్డి పార్టీకి ఎంతో సేవలు అందించడం జరిగిందని ఆయన వివరించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. అనంతరం బద్దిపల్లి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాడీ కొనుగోళ్ళకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 :**



జిల్లాలో రబీ (యాసంగి) 2025-26 సీజన్‌లో ప్యాడీ కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు కేంద్రాల్లో ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వరిధాన్యం సేకరణ, మద్దతు ధర అమలు అంశాలపై డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా తదితర శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం దిగుబడి గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో రైతులకు అవసరమైన మంచినీటి సదుపాయం, టెంట్లు, బ్యానర్లు, ప్యాడీ క్లీనర్లు, రిజిస్టర్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేయడంతో పాటు, కేంద్రం బార్డర్ వరకు స్పష్టంగా కనిపించేలా లైటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి నష్టపోకుండా ఎత్తైన ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా చూడాలని, రైతులు పండించిన పంటను కల్లాల్లో బాగా ఆరబెట్టిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు తెలియజేయాలని సూచించారు. ధాన్యాన్ని బాగా తూర్పారబెట్టిన తరువాత మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించేలా చూడాలని, రైతులతో పూర్తి బాధ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కన్సెంట్ తీసుకోవాలని తెలిపారు. ఈ నెలలో ధాన్యం దిగుబడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్ మీటర్లు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజూ ఉదయం ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి మధ్యాహ్నం కల్లా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల సామర్థ్యాన్ని బట్టి కేటాయించిన ధాన్యం దిగుమతి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, స్టోరేజ్ సామర్థ్యాన్ని ముందుగానే సమీక్షించుకోవాలని, అవసరమైతే అదనపు నిల్వ స్థలాన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా లోపాలు తలెత్తితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలను ధృవీకరించడంలో నిర్లక్ష్యం వహిస్తే వ్యవసాయ శాఖ అధికారులపై కూడా తీవ్ర చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై అధికారి తనూజ, డియం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ, ఎల్డియం హరిబాబు, మార్కెటింగ్ అధికారి నాగరాజు, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్ బాబు, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మరికల్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన, స్వయంపరిపాలనదినోత్సవం ;



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,01)**

మరికల్ మండల కేంద్రంలోని ఎంపీపీఈఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవం (సెల్ఫ్ గవర్నమెంట్ డే) ఘనంగా జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, పాఠశాల ప్రార్థనలు నిర్వహించి, తమకు బోధించిన పాఠ్యాంశాలను ఇతర విద్యార్థులకు చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మండల అధికారుల ,పీఈటు లు గ పనిచేశారు. ఈ స్వయం పరిపాల దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం వంటి నైపుణ్యాలు పెరగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు షబానా బేగం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షిరీన్, రహిమున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# రూ.14 కోట్ల పనులు వేగవంతం చేస్తాం: శాంతి



**ఉప్పల్, ఏప్రిల్ 01(అక్షర కలం):**

మంజూరైన సుమారు రూ.14 కోట్ల అభివృద్ధి పనులు వెంట వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. వి ఎస్ టి కాలనీ అమ్మవారి గుడి ముందు వీధి, సమీప వీధుల్లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆమె పర్యవేక్షించారు. రెండు సంవత్సరాల క్రితం మంజూరైన ఈ పనులు డ్రైనేజీ సమస్యల కారణంగా నిలిచిపోయి నిధులు వెనక్కి వెళ్లినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు తిరిగి మంజూరు చేయించుకొని, రూ.10 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసి ప్రస్తుతం రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, సువర్ణ సుగుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దన్నపేట గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ ని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 01:**

నంగునూర్ మండలం సిద్దన్నపేట గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ అస్వస్థ తో ఆసుపత్రిలో చికత్స పొంది ఇంట్లో విశాంత్రి తీసుకుంటున్నారు. ఈ రోజు వంగ రాజేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డ్రైనేజీ వివాదం పరిష్కారం... రోడ్డు పనులకు గ్రీన్ సిగ్నల్

**ఉప్పల్, ఏప్రిల్ 01(అక్షర కలం):**



రాఘవేంద్ర నగర్ పోచమ్మ గుడి వీధిలో పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు కాగా, పనుల ప్రారంభంలో డ్రైనేజీ సమస్యపై స్థానికుల ఆందోళన వ్యక్తమైంది. దీంతో పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కాలనీలో పర్యటించి స్థానికులతో చర్చించారు. సివరేజ్ సూపర్వైజర్‌తో మాట్లాడిన అనంతరం డ్రైనేజీ పైపులను మార్చాల్సిన అవసరం లేదని, మ్యాన్ హోళ్లలో పందికొక్కులు తవ్వడం వల్లే సమస్య ఏర్పడుతున్నదని తెలిపారు. వెంటనే మ్యాన్ హోళ్లకు సిమెంట్ ప్లాస్టరింగ్ చేసి సమస్యను పరిష్కరించి రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు రోడ్డు నిర్మాణానికి అంగీకరించారు. కార్యక్రమంలో సోమ శ్రీనివాస్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భవాని నగర్‌లో వరద ముప్పు... బాక్స్ డ్రైన్‌కు వినతి

**ఉప్పల్, ఏప్రిల్ 01(అక్షర కలం):**



భవాని నగర్‌లో ప్రతి వర్షాకాలంలో వరద నీరు ఇళ్లలోకి చేరుతున్న నేపథ్యంలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తార్నాక, వి ఎస్ టి కాలనీ, స్నేహపురి కాలనీల నుంచి వచ్చే నీరు కాలనీలోకి చేరుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి హనుమాన్ టెంపుల్ నుంచి పెద్దనాల వరకు బాక్స్ డ్రైన్ నిర్మించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ వాహనాలు తీసుకెళ్లండి... లేదంటే వేలం

ఉప్పల్, ఏప్రిల్ 01(అక్షర కలం): ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసుల్లో పట్టుబడ్డ 47 వాహనాలను యజమానులు ఇప్పటివరకు తీసుకెళ్లలేదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనాలపై ఉన్న చలానాలు చెల్లించాలని పలుమార్లు పోస్టు ద్వారా నోటీసులు ఇచ్చినా స్పందన రాలేదని పేర్కొన్నారు. కావున సంబంధిత యజమానులు స్టేషన్‌కు వచ్చి సరైన పత్రాలు చూపించి, పెండింగ్ జరిమానాలు చెల్లించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. లేనిపక్షంలో చట్ట ప్రకారం వాహనాలను వేలం వేస్తామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి నాగరాజు తెలిపారు. వివరాలకు 8712662421ను సంప్రదించవచ్చు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955